


# అక్షరకలం

epaper. aksharakalam. com

aksharakalam@gmail.com

తెలుగు దినపత్రిక

సంపుటి : 19 సంచిక : 93 | 19-06-2026 శుక్రవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00




## తమిళనాట అనూహ్య రాజకీయ పరిణామాలు

### సిఎం విజయ్‌తో వైకో భేటీతో ఊహాగానాలు

### డిఎంకెను వీడుతారన్న ప్రచారం

తమిళనాడు రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. తన స్థానాన్ని పదిలం చేసుకునే దిశగా సిఎం విజయ్ అడుగులు వేస్తున్నారు. ద్రవిడ పార్టీలు కలిసినా తన మనుగడకు ధోకా లేకుండా చేసుకుంటున్నారు. అందుకే అన్నా డిఎంకె ఎమ్మెల్యేలు ఒక్కరొక్కరుగా రాజీనామా చేసి, టివికెలో చేరుతున్నారు. వీరంతా మళ్లీ ఉప ఎన్నికల్లో అధికార పార్టీ నుంచి పోటీచేసే అవకాశం ఉంది. దీంతో అన్నా డిఎంకె కూడా పూర్తిగా బలహీనపడే పరిస్థితి కనిపిస్తోంది.

2




## టిఎంసికి హైకోర్టులో ఎదురుదెబ్బ

### రితబ్రత బెనర్జీ నియామకంపై సవాల్

### మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమన్న హైకోర్టు

తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) అధినేత్రి మమతా బెనర్జీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడిగా తిరుగుబాటుచేసిన ఎమ్మెల్యే రితబ్రత బెనర్జీ నియామకాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై కోల్‌కతా హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులిచ్చేందుకు నిరాకరించింది. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ కృష్ణారావు నేతృత్వంలోని ధర్మాసనం.. తదుపరి విచారణ జరిపేంత వరకు స్పీకర్ నిర్ణయం అమలులో ఉంటుందని స్పష్టం చేసింది.

2




## ఆధార్ కార్డు ఐడెంటిటీకి మాత్రమే పరిమితం చేయాలి

ఆధార్ కార్డు వినియోగంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీచేసింది ఆధార్ కార్డులను పౌరసత్వం, నివాసం, అడ్రస్ ధృవీకరణకు ప్రూఫ్ గా వాడుతున్నారని, ఇది కేవలం ఐడెంటిటీ వెరిఫికేషన్ కు మాత్రమే పరిమితం చేయాలని దాఖలైన పిటిషన్ ను విచారణకు చేపట్టిన సుప్రీంకోర్టు..

2

## ప్రభుత్వ భూములు కబ్జా చేయాలని చూస్తే కఠిన చర్యలు..

### సీఎం వార్నింగ్





ఎవరైనా ప్రభుత్వ భూములను కబ్జా చేయాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. కబ్జాలతో ప్రజలకు సమస్యలు రాకూడదనే హైడ్రా తీసుకువచ్చామని ప్రస్తావించారు. హైడ్రాను ఒక భూతంలా కొందరు చూపెడుతున్నారని ధ్వజమెత్తారు. హైడ్రా పేదల జోలికి వెళ్లదని.. కబ్జాదారుల భరతం పడుతుందని స్పష్టం చేశారు. గుర్రంగూడ ఎకో పార్క్‌ను కబ్జా చేయాలని కొంతమంది చూశారని ఫైర్ అయ్యారు. వనస్థలి పురంలో దేవుడి భూములనూ కూడా కబ్జా పెట్టారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

వార్త 2లో

## వానాకాలం సాగుకు రైతులకు అండగా ప్రభుత్వం

- 30న రైతు భరోసా నిధులు విడుదల
- మధిర వేదికగా సిఎం రేవంత్ చేతుల మీదుగా అందచేత
- ఏడు రకాల సన్నాలకు బోనస్ ఇవ్వాలని నిర్ణయం
- ధాన్యం కొనుగోళ్లలో కేంద్రం తీరుపై ఆగ్రహం
- కేబినేట్ భేటీలో పలు అంశాలపై చర్చ
- వివరాలు వెల్లడించిన మంత్రి ఉత్తమ్ కుమార్

2




2



## ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త

### 11శాతం ఫిట్‌మెంట్ అమలుకు నిర్ణయం

### జూలై 1 నుంచే అమలు చేస్తామన్న మంత్రి పొన్నం

తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శుభవార్త చెప్పారు. ఆర్టీసీ సమ్మెలో ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగులకు జులై 1 నుంచి 11 శాతం ఫిట్‌మెంట్ అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆర్టీసీ గుర్తింపు సంఘాల ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ఆదేశాలు జారీ చేశారు. గురువారం టీజీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్, పెద్దపల్లి బస్ డిపో పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.

## పార్టీ లైన్ దాటితే క్షమించేది లేదు

### ఎంతటి వారైనా పార్టీకి కట్టుబడి ఉండాల్సిందే

### క్రమశిక్షణ కమిటీ చైర్మన్, ఎంపీ మల్లు రవి

హైదరాబాద్,

ఎంతటి వారైనా సరే వారి వ్యక్తిగత సమస్యలను పార్టీపై రుద్ద వద్దని నేతలకు క్రమశిక్షణ కమిటీ చైర్మన్, ఎంపీ మల్లు రవి స్పష్టం చేశారు.



మీకు ఏమైనా సమస్యలు ఉంటే.. వాటిని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ లేకుంటే రాష్ట్ర వ్యవహారాల బాధ్యురాలు మీనాక్షి నటరాజన్ దృష్టికి తీసుకెళ్లాలని నేతలకు ఆయన సూచించారు. గురువారం గాంధీ భవన్‌లో మల్లు రవి విలేకర్లతో మాట్లాడుతూ.. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ క్రమశిక్షణ కమిటీ ముందు హాజరవుతారన్నారు. కామారెడ్డిలో ఒకరిపై మరొకరు ఫిర్యాదు చేసుకున్నారని వివరించారు. షబ్బీర్ అలీకి నోటీసులు జారీ చేశామని చెప్పారు. ఆదివారం కమిటీ ముందు హాజరు కావాలని ఆయనకు సూచించామన్నారు. అందుకు షబ్బీర్ అలీ సానుకూలంగా స్పందించారని తెలిపారు.



2

## హార్మూజ్ తెరుచుకున్నా ఇంధన ధరలు తగ్గవు

## నీట్ రీటెస్ట్ నిర్వహణకు పక్కాగా ఏర్పాట్లు

### వందతులను నమ్మొద్దని విద్యార్థులకు వినతి

### 21న రీ టెస్టు కోసం ఏర్పాట్లు పూర్తి: ఎన్‌టిఎ

న్యూఢిల్లీ,

నీట్-యూజీ రీటెస్టును పకడ్బందీగా నిర్వహించేందుకు విస్తృతమైన ఏర్పాట్లు చేసినట్లు 'నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ' ఎన్‌టిఎ తెలిపింది. విద్యార్థులు ప్రశాంతంగా ఉండి.. పరీక్ష సన్నద్ధతపై దృష్టి పెట్టాలని సూచించింది. షెడ్యూల్ ప్రకారం ఈ నెల 21న రీటెస్టు ఉంటుందని.. పరీక్ష వాయిదా పడుతుందన్న వదంతులను, సోషల్ మీడియా వేదికగా జరిగే దుష్ప్రచారాన్ని నమ్మొద్దని 'ఎక్స్' వేదికగా సందేశం విడుదల చేసింది. ఎన్‌టీఏ నుంచి వచ్చే అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని తెలిపింది. మరోవైపు.. పరీక్ష నిర్వహణపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. అభ్యర్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే మే 3నాటి పరీక్షను రద్దు చేశాం. ఈ వ్యవహారం నుంచి పాఠాలు నేర్చుకుని పరీక్షా పక్రియను మరింత బలోపేతం చేశాం. సంబంధిత మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలు, భద్రతా సంస్థల సమన్వయంతో పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు చేశాం. పటిష్ఠమైన, బహుళ అంచెల భద్రతా చర్యలు తీసుకుంటున్నాం. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు. పరీక్ష సంబంధిత ఒత్తిడిని ఎదుర్కొంటున్న విద్యార్థులు 'మానస్' మానసిక ఆరోగ్య హెల్ప్‌లైన్ నంబర్‌ను (14416) సంప్రదించి సాయం కోరవచ్చని ఎన్‌టీఏ సూచించింది. పరీక్షకు ఇంకా మూడు రోజులే మిగిలి ఉన్నాయి. ఇప్పటికే సిద్ధమయ్యారు.. కాబట్టి అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడంపైనే దృష్టి పెట్టండి. ప్రశాంతంగా ఉండండి. బాగా విశ్రాంతి తీసుకోండి. మీ నుంచి ఇదే కోరుకుంటున్నాం అని అభ్యర్థులను ఉద్దేశించి ఎన్‌టీఏ పేర్కొంది. తల్లిదండ్రులు, అధ్యాపకులు కూడా.. విద్యార్థులను ప్రశాంతంగా ఉంచాలని, ధ్రువీకరించని సమాచారాన్ని వారితో షేర్ చేసుకోవద్దని విజ్ఞప్తి చేసింది. వారు స్థిరమైన మనసుతో, నిశ్చింతగా పరీక్షకు వెళ్లేలా చూడాలని సూచించింది. పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో మే 3నాటి నీట్-యూజీ పరీక్ష రద్దయిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై సీబీఐ దర్యాప్తు కొనసాగుతోంది.

# తమిళనాట అనూహ్య రాజకీయ పరిణామాలు

### సిఎం విజయ్‌తో వైకో భేటీతో ఊహాగానాలు

### డిఎంకెను వీడుతారన్న ప్రచారం

**చెన్నై, అక్షరకలం ప్రతినిధి**

:తమిళనాడు రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. తన స్థానాన్ని పదిలం చేసుకునే దిశగా సిఎం విజయ్ అడుగులు వేస్తున్నారు. ద్రవిడ పార్టీలు కలిసినా తన మనుగడకు ధోకా లేకుండా చేసుకుంటున్నారు. అందుకే అన్నా డిఎంకె ఎమ్మెల్యేలు ఒక్కరొక్కరుగా రాజీనామా చేసి, టివికెలో చేరుతున్నారు. వీరంతా మళ్లీ ఉప ఎన్నికల్లో అధికార పార్టీ నుంచి పోటీచేసే అవకాశం ఉంది. దీంతో అన్నా డిఎంకె కూడా పూర్తిగా బలహీనపడే పరిస్థితి కనిపిస్తోంది. మరోవైపు వైకో సిఎంతో భేటీ కావడం మరో కొత్త అంశం తెరపైకి వచ్చింది. డీఎంకేకు చిరకాల మిత్రపక్షమైన మరుమలార్చి ద్రవిడ మున్నేట్ర కళగం(ఎండీఎంకే) అధికార తమిళగ వెట్రి కళగం(టీవీకే)తో జట్టుకట్టనుందా? అనే చర్చ ఆ రాష్ట్ర రాజకీయాల్లో జోరందుకుంది. ఎండీఎంకే ప్రధాన కార్యదర్శి వైకో.. సీఎం జోసెఫ్ విజయ్‌తో భేటీ కావడం ఈ ఊహాగానాలకు బలం చేకూరుస్తోంది. కాగా.. ఇటీవలే వైకో కుమారుడు, ఎండీఎంకే ఎంపీ దురై వైకో కూడా విజయ్‌తో సమావేశమైన సంగతి తెలిసిందే. కాగా.. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే నేతృత్వంలోని కూటమిలో ఎండీఎంకే పోటీచేసి రెండు స్థానాలను కైవసం చేసుకుంది. ఆ పార్టీ సాధారణ మండలి సమావేశం ఈ నెలాఖరులో జరగనుంది. పార్టీ భవిష్యత్తు రాజకీయ దిశగా ఆ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకునే అవకాశమున్నట్టు తెలుస్తోంది. అయితే.. టీవీకే నేతృత్వంలోని మైనారిటీ ప్రభుత్వంపై జరిగిన విశ్వాస పరీక్షలో ఎండీఎంకే తటస్థంగా వ్యవహరించింది. డీఎంకేతో కలిసి పనిచేసిన పలువురు మాజీ మిత్రపక్షాలు ఇప్పటికే టీవీకే ప్రభుత్వానికి మద్దతిస్తున్నాయి. కాంగ్రెస్, వీసీకే, ఐయూఎంఎల్ పార్టీలు అధికార వ్యవస్థలో భాగస్వాములయ్యాయి. మరోవైపు సీపీఐ, సీపీఎం పార్టీలు విజయ్ నేతృత్వంలోని ప్రభుత్వానికి బయట నుంచే మద్దతు తెలుపుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎండీఎంకే వైఖరి మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. యితే.. ఈ ఊహాగానాలపై వైకో అప్రమత్తంగా వ్యవహస్తున్నట్టు తెలుస్తోంది. పార్టీ భవిష్యత్తు రాజకీయ నిర్ణయాలను సాధారణ మండలి ఆధ్వర్యంలోనే తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. సీఎం విజయ్‌తో సమావేశం పూర్తిగా ప్రజా సమస్యలపైనే జరిగిందని పేర్కొన్నారు. తూత్తుకుడిలో వేదాంత గ్రూప్‌నకు అనుబంధంగా మరో రాగి పరిశ్రమ ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. అలాంటి ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వొద్దని కోరానని వెల్లడించారు.

# టిఎంసికి హైకోర్టులో ఎదురుదెబ్బ

### రితబ్రత బెనర్జీ నియామకంపై సవాల్

### మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమన్న హైకోర్టు

**కోల్‌కతా, అక్షరకలం ప్రతినిధి**

:తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) అధినేత్రి మమతా బెనర్జీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడిగా తిరుగుబాటుచేసిన ఎమ్మెల్యే రితబ్రత బెనర్జీ నియామకాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై కోల్‌కతా హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులిచ్చేందుకు నిరాకరించింది. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ కృష్ణారావు నేతృత్వంలోని ధర్మాసనం.. తదుపరి విచారణ జరిపేంత వరకు స్పీకర్ నిర్ణయం అమలులో ఉంటుందని స్పష్టం చేసింది. ఈ పిటిషన్ తదుపరి విచారణకు ముందే అఫిడవిట్ల మార్పిడిని పూర్తి చేయాలని ఇరు పక్షాలను ఆదేశించింది న్యాయస్థానం. ప్రతివాదులు మూడు వారాల్లోగా తమ వ్యతిరేక అఫిడవిట్‌ను దాఖలు చేయాలని, దానిపై మరో పక్షం వారు రెండు వారాల్లోగా స్పందించాలని గడువు విధించింది. ఈ విషయంపై తదుపరి విచారణ జులై 28కి వాయిదా వేసింది. దీంతో ఈ కేసు ఫలితం వెలువడే వరకు రితబ్రత బెనర్జీ గుర్తింపు పొందిన ప్రతిపక్ష నేతగా కొనసాగనున్నారు. కాగా.. టీఎంసీ నుంచి బహిష్కృతమైన రితబ్రత బెనర్జీ.. ఆ పార్టీకి వ్యతిరేకంగా తిరుగుబాటు ఎమ్మెల్యేలకు న్యాయకత్వం వహిస్తున్నారు. దీంతో బెంగాల్ రాజకీయ సంక్షోభంలో వివాదం రాజుకుంది. తమకు 58 మంది టీఎంసీ ఎమ్మెల్యేల మద్దతుందని పేర్కొంటూ, ఆమె మేనల్లుడైన అభిషేక్ బెనర్జీకి వ్యతిరేకంగా ఓ చీలిక వర్గాన్ని ఏర్పాటు చేశారు రితబ్రత. అయితే.. తిరుగుబాటు వర్గం వాదనను అంగీకరిస్తూ రితబ్రతను ప్రతిపక్ష నాయకుడిగా ఆ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ రతీంద్ర బోస్ నియమించడంతో ఈ వివాదం మరింత ముదిరింది. స్పీకర్ నిర్ణయం అధికారికంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీని పక్కనపెట్టిందని, శాసనసభ పార్టీల గుర్తింపును నియంత్రించే రాజ్యాంగ నిబంధనల్ని ఉల్లంఘించిందని వాదిస్తూ.. దీదీ వర్గం కోల్‌కతా హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.

# ఆధార్ కార్డు ఐడెంటిటీకి మాత్రమే పరిమితం చేయాలి

### పౌరసత్వం, నివాస ధృవీకరణ తదితరాలకు వాడరాదు

### పిటిషన్‌పై సుప్రీం విచారణ

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

ఆధార్ కార్డు వినియోగంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీచేసింది ఆధార్ కార్డులను పౌరసత్వం, నివాసం, అడ్రస్ ధృవీకరణకు ప్రూఫ్ గా వాడుతున్నారని, ఇది కేవలం ఐడెంటిటీ వెరిఫికేషన్ కు మాత్రమే పరిమితం చేయాలని దాఖలైన పిటిషన్ ను విచారణకు చేపట్టిన సుప్రీంకోర్టు.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటను స్పందించాలని సుప్రీంకోర్టు కోరింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసం, న్యాయవాది అశ్వినీ కుమార్ ఉపాధ్యాయ్ పిటిషన్ ను విచారించింది. ఈ పిటిషన్ పై కేంద్ర ప్రభుత్వం, అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది. ఆధార్‌ను ఐడెంటిటీ ప్రూఫ్ గా మాత్రమే వాడాలని పౌరసత్వం, నివాసం, అడ్రస్, పుట్టిన తేదీకి సంబంధించిన రుజువుగా వినియోగించకుండా కేంద్ర, రాష్ట్ర, ఎన్నికల సంఘాలకు ఆదేశాలు జారీ చేయాలని పిటిషన్‌లో కోరారు పిటిషనర్ అశ్వినీ కుమార్ ఉపాధ్యాయ్. ఓటరు నమోదుకు బర్త్ డేట్, రెసిడెంట్ ప్రూఫ్ లకు ఆధార్ కార్డును వినియోగిస్తున్నారని, ఇది ఆధార చట్టానికి విరుద్ధమని పిటిషనర్ వాదించారు. ఆధార్ చట్టం, 2016లోని సెక్షన్ 9 'ఆధార్ పౌరసత్వానికి లేదా రెసిడెంట్ కు ప్రూఫ్ కాదని స్పష్టంగా తెలిపింది ఉడాయ్. అయినప్పటికీ, ఆధార్‌ను స్కూల్ అడ్మిషన్లు,ప్రాపర్టీ కొనుగోలు, బర్త్ ప్రూఫ్ రేషన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ పొందడం కోసం వయస్సు, పౌరసత్వం, నివాస ధృవీకరణ పత్రంగా ఉపయోగించడమే కాకుండా, కొత్త ఓటరు నమోదుకు, పుట్టిన తేదీకి, నివాస ధృవీకరణ పత్రంగా కూడా వాడుతున్నారు. ఈ విధంగా, చొరబాటుదారులు, అక్రమ వలసదారులు ఆధార్‌ను ఉపయోగించి వివిధ డాక్యుమెంట్లను పొందుతున్నారని పిటిషన్‌లో కోర్టుకు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలలో ధృవీకరణ వ్యవస్థను సమగ్రంగా ప్రక్షాళన చేయాలని, సంస్కరణలను పర్యవేక్షించేందుకు విశ్రాంత సుప్రీంకోర్టు న్యాయమూర్తితో పాటు సైబర్ సెక్యూరిటీ, ఫోరెన్సిక్ నిపుణులతో కూడిన ఉన్నత స్థాయి పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేయాలని పిటిషన్‌లో కోరారు.

# ధర్మపురిలో విషాద ఘటన

### కోతుల కొట్లాటో రాయిపడి మహిళ మృతి

**జగిత్యాల**

జిల్లాలో విషాద ఘటన చోటుచేసుకుంది. కోతుల కొట్లాట ఓ మహిళ ప్రాణాన్ని బలి తీసుకుంది. మిద్దెపై కోతులు కొట్లాడుకుంటూ కింద ఉన్న మహిళ తలపై సిమెంట్ ఇటుక పడేశాయి. దీంతో ఆ మహిళ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన పూర్తి వివరాల్లోకి వెళితే.. ధర్మపురిలోని కమలాపూర్ రోడ్డు ఇందిరమ్మ కాలనీకి చెందిన కొనపర్తి సత్యనారాయణ, పద్మ భార్యాభర్తలు. బుధవారం సాయంత్రం పద్మ ఇంటి ముందు కూర్చుని మరో మహిళతో మాట్లాడుతోంది. అదే సమయంలో ఇంటి రేకులపై కోతులు తీవ్రంగా గొడవపడసాగాయి. ఈ నేపథ్యంలోనే రేకులు గాలికి ఎగిరిపోకుండా ఉండటానికి బరువు కోసం పెట్టిన సిమెంట్ ఇటుకను కిందకు పడేశాయి. ఆ ఇటుక నేరుగా పద్మ తలపై పడింది. తలకు తీవ్ర గాయం అవ్వటంతో పద్మ అక్కడికక్కడే చనిపోయింది. ఆమె భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# వానాకాలం సాగుకు రైతులకు అండగా ప్రభుత్వం

### 30న రైతు భరోసా నిధులు విడుదల

### మధిర వేదికగా సిఎం రేవంత్ చేతుల మీదుగా అందచేత

### ఏడు రకాల సన్నాలకు బోనస్ ఇవ్వాలని నిర్ణయం

### ధాన్యం కొనుగోళ్లలో కేంద్రం తీరుపై ఆగ్రహం

### కేబినేట్ భేటీలో పలు అంశాలపై చర్చ

### వివరాలు వెల్లడించిన మంత్రి ఉత్తమ్ కుమార్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**



ఈనెల 30వ తేదీన రైతు భరోసా నిధులు విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. గురువారం సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశమైంది. ఈ సమావేశంలో ఈ మేరకు కేబినెట్ నిర్ణయం తీసుకుంది. వరుసగా తొమ్మిది రోజుల పాటు రైతుల ఖాతాల్లో ప్రభుత్వం ఈ నిధులను జమ చేయనుంది. 30న ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మధిరలో నిర్వహించే సభలో సీఎం రేవంత్ రెడ్డి ఈ నిధులను విడుదల చేయనున్నారు. రైతు భరోసా కింద రైతులకు ప్రభుత్వం ఏటా ఎకరానికి రూ.12 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తోంది. ఈ పెట్టుబడి సాయాన్ని రెండు పంటల కాలాలకు ఖరీఫ్, రబీ కాలంలో విడగొట్టి, ప్రతి సీజన్‌కు ఎకరాకు రూ. 6,000 చొప్పున నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తోంది. మరోవైపు.. 23వ ప్రధాన మంత్రి కిసాన్ యోజన పథకం సంబంధిత నిధులను కేంద్రం ఈ నెల 20న విడుదల చేయనుంది. పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లాలోని తారకేశ్వర్‌లో జరిగే కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ నిధులను విడుదల చేయనున్నారు. దీంతో ఒక్కో రైతు ఖాతాలో రూ. 2 వేలు చొప్పున నగదు జమ కానుంది. దీంతో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు 10 రోజుల తేడాతో రైతుల ఖాతాల్లో నగదు జమ చేయనున్నాయి. సచివాలయంలో మంత్రులతో ప్రత్యేకంగా నిర్వహించిన సమావేశంలో పలు అంశాలపై సీఎం చర్చించారు. హైదరాబాద్ మెట్రో రైలు, ధాన్యం కొనుగోళ్లు, వీబీజీ రాంజీ పథకం, కేంద్ర ప్రభుత్వ వైఖరి తదితర అంశాలపై మంత్రులతో చర్చలు జరిపారు. వానాకాలం రైతు భరోసా నిధులు విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్నామని భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. జూన్ 30వ తేదీన మధిరలో రైతు సమ్మేళనం పేరిట నిర్వహించే బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులు విడుదల చేస్తారని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్ల సమావేశంలో వివరించారు. ఏడు రకాల సన్నాలకు బోనస్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. మార్కెట్లో వాటికి ఉన్న డిమాండ్ మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. మన రాష్ట్రం నుంచి కేంద్రం తక్కువ ధాన్యం సేకరించడంపై ఈ సమావేశంలో ఆందోళన వ్యక్తమైందని పేర్కొన్నారు. మొత్తం ధాన్యం కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా కేంద్రాన్ని డిమాండ్ చేశామని తెలిపారు. కేంద్రం కనీస మద్దతు ధర ఇచ్చి కొనే ధాన్యాన్ని మాత్రమే తెలంగాణ కొనాలని నిర్ణయించామన్నారు. ఎరువుల కోటాను వెంటనే విడుదల చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఇదే అంశంపై పలుమార్లు కేంద్రానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖలు రాశారని గుర్తు చేశారు. త్వరలో ఢిల్లీకి వెళ్లి ఆయా అంశాలను కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని నిర్ణయించామన్నారు. రామగుండంలో తయారయ్యే యూరియాలో అత్యధిక శాతాన్ని తెలంగాణకే కేటాయించాలని కేంద్రానికి స్పష్టం చేశారు. అలాగే హైదరాబాద్ మెట్రో విస్తరణకు కూడా సహకరించాలని కేంద్రాన్ని కోరారు. అందుకు మెట్రో రెండో దశకు అనుమతి ఇవ్వాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఐఆర్‌ఎఫ్‌సీ నుంచి రావాల్సిన రుణాన్ని వెంటనే విడుదల చేయించాలని కేంద్రాన్ని కోరుతున్నట్లు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి అడ్డంకులు లేకుండా ప్రాజెక్టుల అనుమతులు ఇప్పించడానికి కలిసి రావాలని బీజేపీ ఎంపీలకు ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ పిలుపునిచ్చారు. ఇకపై డిజిటల్ క్యాబినెట్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. జూన్ 21వ తేదీన జరిగే నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని ఈ కేబినెట్ భేటీలో నిర్ణయించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఇక వీబీ– జీ ఆర్‌ఏఎం జీ పై కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ సబ్ కమిటీలో మంత్రులు సీతక్క, తుమ్మల, ఉత్తమ్ ఉంటారు. దీనిపై ఇతర రాష్ట్రాల్లో అధ్యయనం తర్వాత.. జూన్ 25 లోపు ప్రభుత్వానికి కేబినెట్ సబ్ కమిటీ నివేదిక అందజేయనుందని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు.

# హర్మ్యూజ్ తెరుచుకున్నా ఇంధన ధరలు తగ్గవు

### ఇప్పట్లో తగ్గించే ఉద్దేశం లేదన్న కేంద్రం

**న్యూఢిల్లీ,**

అమెరికా– ఇరాన్ మధ్య కుదిరిన ఒప్పందంతో పశ్చిమాసియా సంక్షోభానికి తెరపడింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు దిగిరానున్నాయి. అయితే, ముడి చమురు ధరలు తగ్గినా.. భారత్‌లో వెంటనే ఇంధన ధరలను మాత్రం తగ్గించలేమని కేంద్రం తాజాగా స్పష్టం చేసింది. పెట్రోలియం, సహజ వాయువు, పర్యాటక శాఖ సహాయ మంత్రి సురేశ్ గోపీ ఇటీవల ఇంధన ధరలు పెంచడంపై గురువారం మాట్లాడారు. లీటరుకు దాదాపు రూ.3.94 మాత్రమే పెంచామన్నారు. అయితే, అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గినంత మాత్రాన.. ఆ పెంపును వెంటనే తగ్గించలేమన్నారు. హర్మూజ్ జలసంధి తెరుచుకున్నప్పటికీ.. ప్రస్తుతం అక్కడ నౌకల రాకపోకల రద్దీ ఎక్కువగా ఉంటుందన్నారు. దీంతో తక్కువ ధరకు లభించే ముడి చమురు భారత్‌కు వచ్చేందుకు ఇంకా సమయం పడుతుందని తెలిపారు. ఇలా పలు అంశాల వల్ల ఇంధన ధరలను వెంటనే తగ్గించలేమని స్పష్టంచేశారు. ఇక, పశ్చిమాసియా యుద్ధం మొదలైనప్పటి నుంచి దేశంలోని చమురు కంపెనీలు తీవ్రంగా ప్రభావితమయ్యాయన్నారు. ఆ సమయంలో ఇంధన ధరలపై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించేందుకు ఏ రాష్ట్రం ముందుకు రాలేదన్నారు. దీంతో ఆ భారమంతా కేంద్రంపై పడిందన్నారు. దీని కారణంగా కేంద్రం రూ.12వేల కోట్ల మేర ఆదాయం కోల్పోయిందన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త

### 11శాతం ఫిట్‌మెంట్ అమలుకు నిర్ణయం

### జూలై 1 నుంచే అమలు చేస్తామన్న మంత్రి పొన్నం

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శుభవార్త చెప్పారు. ఆర్టీసీ సమ్మెలో ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగులకు జులై 1 నుంచి 11 శాతం ఫిట్‌మెంట్ అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆర్టీసీ గుర్తింపు సంఘాల ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ఆదేశాలు జారీ చేశారు. గురువారం టీజీఎస్‌ఆర్టీసీ ఉన్నతాధికారులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్, పెద్దపల్లి బస్ డిపో పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. వేములవాడ, కథలాపూర్ బస్ స్టేషన్లకు త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. హుజూర్‌నగర్, కోదాడ, నాగర్‌కర్నూల్ బస్ స్టేషన్లకు కూడా మంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ములుగు బస్ స్టేషన్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మహాలక్ష్మి పథకంపై ప్రత్యేక అధ్యయనం చేయాలని సూచించారు. మహిళా సంఘాలకు చెందిన 553 బస్సుల పనితీరుపై మంత్రి నివేదిక కోరారు. రాష్ట్రంలో 1,050 ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణపై సమగ్ర నివేదిక అందించాలని ఆదేశించారు. ఆర్టీసీ వద్ద 10,173 బస్సులు.. 38,128 మంది ఉద్యోగులు ఉన్నారని, రోజుకు 61 లక్షల మంది ప్రయాణికులు టీజీఎస్‌ఆర్టీసీ సేవలు పొందుతున్నట్లు తెలిపారు. పెండింగ్ కారుణ్య నియామకాలను వెంటనే పూర్తి చేయాలని అధికారులను పొన్నం ఆదేశించారు. తొలగించిన ఉద్యోగుల్లో 244 మందికి ఇప్పటికే విధుల్లోకి అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. ఉద్యోగి శంకర్ కుటుంబానికి రూ.1 కోటి చెక్కును ఆర్టీసీ అందజేయనున్నట్లు తెలిపారు. శంకర్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగంతో పాటు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినట్లు చెప్పారు. దక్షిణ భారత రవాణా శాఖ మంత్రులతో త్వరలో ప్రత్యేక సమావేశం జరగనుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# ప్రభుత్వ భూములు కబ్జా చేయాలని చూస్తే కఠిన చర్యలు.. సీఎం వార్నింగ్

**రంగారెడ్డి,**

ఎవరైనా ప్రభుత్వ భూములను కబ్జా చేయాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. కబ్జాలతో ప్రజలకు సమస్యలు రాకూడదనే హైడ్రా తీసుకువచ్చామని ప్రస్తావించారు. హైడ్రాను ఒక భూతంలా కొందరు చూపెడుతున్నారని ధ్వజమెత్తారు. హైడ్రా పేదల జోలికి వెళ్లదని.. కబ్జాదారుల భరతం పడుతుందని స్పష్టం చేశారు. గుర్రంగూడ ఎకో పార్క్‌ను కబ్జా చేయాలని కొంతమంది చూశారని ఫైర్ అయ్యారు. వనస్థలిపురంలో దేవుడి భూములనూ కూడా కబ్జా పెట్టారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

### వనమహోత్సవం కార్యక్రమం ప్రారంభం..

ఈరోజు(గురువారం) గుర్రంగూడ ఎకో పార్క్‌లో వన మహోత్సవం కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. హరిత నిధి ద్వారా నాగలింగం మొక్కను ముఖ్యమంత్రి నాటారు. రోబోటిక్ ఏనుగును ఆవిష్కరించారు. ఈ క్రమంలో గుర్రంగూడ ఎకో పార్క్ నమూనాను అటవీ అధికారులు.. సీఎంకి వివరించారు. ఎకో పార్క్‌లో రూ.35.50 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గుర్రంగూడ రిజర్వ్ ఫారెస్ట్‌లో రూ.17.84 కోట్లతో అభివృద్ధి పనులని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. 2018లో కొందరి కుట్ర వల్ల కొడంగల్‌లో ఓడిపోయానని చెప్పుకొచ్చారు. ఇక తాను ఏమీ చేయలేనని కొందరు భావించారని అన్నారు. మల్కాజ్‌గిరి ప్రజలు తనను ఎంపీగా గెలిపించారని తెలిపారు.

### నన్ను ఓడించాలని కొందరు కుట్రలు పన్నారు..

ప్రశ్నించే గొంతు ఉండాలని నాడు ఎంపీగా తనను గెలిపించారని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. తనను ఓడించాలని కొందరు ఎన్నో కుట్రలు పన్నారని ధ్వజమెత్తారు. ఇక్కడి ప్రజల అభిమానమే తనను ముఖ్యమంత్రిగా నిలబెట్టిందని వివరించారు. ఎల్బీనగర్ ప్రజలు తనకు 30 వేలకుపైగా ఓట్ల మెజారిటీ ఇచ్చారని అన్నారు. తన సొంతూరు కొండారెడ్డిపల్లి లాంటిదే తనకు ఎల్బీనగర్ అని అభివర్ణించారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఎల్బీనగర్ అభివృద్ధిని పట్టించుకోలేదని మండిపడ్డారు. సీఎంగా ఎల్బీనగర్ సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని మాటిచ్చారు. రంగారెడ్డి జిల్లాకు అన్నివిధాలా అండగా నిలుస్తున్నామని స్పష్టం చేశారు. కోహెడలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మించామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

### ఫ్యూచర్ లేనివాళ్లు ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తామంటున్నారు..

కాలుష్య కోరల్లో చిక్కుకుని ఢిల్లీ ప్రజలు బాధపడుతున్నారని సీఎం వ్యాఖ్యానించారు. మన హైదరాబాద్‌కు అలాంటి పరిస్థితి రావొద్దనే మొక్కల పెంపకాన్ని ప్రోత్సాహిస్తున్నామని వివరించారు. మూసీ పునరుజ్జీవం చేస్తామంటే కొందరు అడ్డుపడుతున్నారని ఆగ్రహించారు. మూసీ ఒడ్డున నివసిస్తున్న ప్రజలను తరలించి.. అభివృద్ధి చేస్తామంటే కొందరు మోకాలడ్డుతున్నారని మండిపడ్డారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీకి ప్రణాళికలు సిద్ధం చేశామని స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీ కడతామంటే మళ్లీ ఫార్మా కంపెనీలు తెస్తామంటున్నారని చెప్పుకొచ్చారు. ఫ్యూచర్ లేనివాళ్లు ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తామంటున్నారని దుయ్యబట్టారు. ముందు సిద్దిపేట గెలిచిరండి.. ఆ తర్వాత రద్దుపై మాట్లాడదామని హితవు పలికారు. 60 శాతం గ్రీనరీ పెంచుతామంటే చీ+ఉలో కేసులు వేశారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



# పారదర్శకంగా కానిస్టేబుళ్ల బదిలీలు....

- పారదర్శక బదిలీలతో పోలీసు సిబ్బందికి భరోసా...
- మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు....



మెదక్ /కొల్చారం జూన్ 18(అక్షర కలం):-

మెదక్ జిల్లా పోలీసు శాఖలో కానిస్టేబుళ్ల బదిలీలను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించారు. నాలుగేళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్న 80 మంది కానిస్టేబుళ్లకు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించి పోస్టింగ్‌లు కేటాయించారు.ప్రతి కానిస్టేబుల్‌తో ఎస్పీ వ్యక్తిగతంగా మాట్లాడి వారి విల్లింగ్ స్టేషన్లు, జీవిత భాగస్వామి ఉద్యోగ స్థానం (స్పౌస్), సీనియారిటీ, ఆరోగ్య పరిస్థితులు, సర్వీస్ రికార్డు, పిల్లల విద్య వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని పారదర్శకంగా బదిలీల ప్రక్రియను పూర్తి చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పారదర్శకమైన బదిలీల విధానం సిబ్బందిలో విశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా బాధ్యతాయుతమైన విధుల నిర్వహణకు బలమైన పునాదిగా నిలుస్తుందన్నారు. ప్రతి పోలీసు సిబ్బంది క్రమశిక్షణ, నిబద్ధత, నిజాయితీతో విధులు నిర్వహిస్తూ ప్రజల్లో పోలీసు శాఖపై విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. పోలీసు అధికారిగా నైతిక విలువలు, సేవాభావం అత్యంత ముఖ్యమని పేర్కొన్న ఎస్పీ, విధుల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని దిశానిర్దేశం చేశారు. కొత్తగా పోస్టింగ్‌లు పొందిన కానిస్టేబుళ్లు తమ పోలీస్ స్టేషన్ పరిధిలో అంకితభావంతో విధులు నిర్వహించి జిల్లా పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ సందీప్ రెడ్డి, సూపరింటెండెంట్ వల్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు యూరియా యాప్ ద్వారానే బుక్ చేసుకోవాలి......

## - మెదక్ జిల్లాలో యూరియా కొరత లేదు కలెక్టర్.....

మెదక్ /కొల్చారం జూన్ 18(అక్షర కలం):-



రైతులు యూరియా యాప్ ద్వారానే బుక్ చేసుకోవాలని, జిల్లాలో యూరియా కొరత లేదని, ప్రస్తుతం 6300 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో కలదని రైతులు యూరియా విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ గురువారం ఒక ప్రకటన ద్వారా స్పష్టం చేశారు.మెదక్ జిల్లాలో యూరియా సరఫరా విషయంపై కలెక్టర్ మాట్లాడుతూ యూరియా కోసం యాప్ రూపొందించడం జరిగిందని రైతులు ఇంటి వద్ద నుంచే యూరియాను బుక్ చేసుకుని సమయానికి అనుగుణంగా డీలర్స్ దగ్గరకు వెళ్లి అవసరానికి అనుగుణంగా యూరియా తీసుకువచ్చన్నారు. యూరియా కోసం రైతులు భారీ క్యూ లైన్లు కట్టవలసిన అవసరం లేదని ప్రస్తుతం జిల్లాలో ప్రైవేట్ డీలర్స్, మార్క్ ఫెడ్ లో 6,300 మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ స్టార్ట్ కలదనీ ప్రతి మండలంలో రెండు మూడు డీలర్ పాయింట్లు వద్ద యూరియా స్టాక్ అందుబాటులో ఉంచుతున్నాం అని వివరించారు. రైతులు సమన్వయం పాటిస్తూ రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందుబాటులో ఉండేలా రైతు సేవ కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఐకేపీ రైతు సేవా కేంద్రంలో విక్రయించే ఎరువులు, విత్తనాలు, పురుగుమందులకు సంబంధించిన లైసెన్సులను దుకాణంలో స్పష్టంగా కనిపించే విధంగా భద్రంగా ప్రదర్శించాలని ఆదేశించారు.రైతులు కొనుగోలు చేసే వ్యవసాయ ఇన్‌పుట్‌లపై పూర్తి సమాచారం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రైతులకు ఎలాంటి నష్టాలు కలగకుండా నాణ్యమైన విత్తనాలు, ప్రమాణాలకు అనుగుణమైన ఎరువులు, పురుగుమందులను మాత్రమే విక్రయించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.నకిలీ (లేదా) నాసిరకం ఉత్పత్తులకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, రైతుల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా సేవలు అందించాలన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధిలో రైతు సేవా కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, రైతులకు నాణ్యమైన సేవలు అందించడం ద్వారా వ్యవసాయ ఉత్పాదకత పెంపునకు తోడ్పడాలని కలెక్టర్ సూచించారు.

# ఎరువులు, విత్తనాల దుకాణాలపై పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు...

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు: పోలీస్ కమిషనర్



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందేలా చూడడంతో పాటు నకిలీ విత్తనాలు, పురుగుమందుల విక్రయాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా పోలీస్, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం విస్తృత స్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఫర్టిలైజర్స్ అండ్ సీడ్స్ షాపులను సందర్శించి, విక్రయాల రికార్డులు, స్టాక్ వివరాలు, లైసెన్సులు, బిల్లుల నిర్వహణ, నిల్వల పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు.రైతులకు విక్రయిస్తున్న విత్తనాలు, ఎరువులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని ఆరా తీశారు. అలాగే ప్యాకెట్లపై ఉన్న వివరాలు, తయారీ తేదీలు, గడువు తేదీలు, కంపెనీ గుర్తింపు తదితర అంశాలను పరిశీలించారు. రైతులను మోసం చేసే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదన్నారు. నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు లేదా నాసిరకం పురుగుమందులు విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే సంబంధిత దుకాణాల యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే కేసులు నమోదు చేసి, పీడీ యాక్ట్ కింద కూడా చర్యలు చేపట్టేందుకు వెనుకాడబోమని స్పష్టం చేశారు.రైతులు వ్యవసాయ సీజన్ ప్రారంభంలో విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. బిల్లు లేకుండా కొనుగోలు చేసిన వస్తువుల విషయంలో భవిష్యత్తులో సమస్యలు తలెత్తితే చర్యలు తీసుకోవడం కష్టమవుతుందని తెలిపారు. అలాగే అనుమానాస్పదంగా కనిపించే విత్తనాలు లేదా ఎరువుల గురించి వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. సత్తుపల్లి, వైరా, తల్లాడ, చింతకాని, కామేపల్లి, తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ల పరిధిలో తనిఖీలు నిర్వహించారు.

# జిల్లాలో ఘనంగా ప్రారంభమైన వన మహోత్సవం కార్యక్రమం.

## 43.లక్షల 51వేల మొక్కల జిల్లా లక్ష్యం చేరుటకు పక్కా ప్రణాళిక.

వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్క నాటి నీరుపోసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, ఎస్పీ డాక్టర్ శబరిష్, డిఎఫ్ఓ విశాల్ బత్తుల.

అక్షర కలం/ మహబూబాబాద్:





మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని జామండ్లపల్లిలో వన మహోత్సవం ప్రారంభం సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, ఎస్పీ డాక్టర్ శబరిష్, డిఎఫ్ఓ విశాల్ బత్తుల, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, లు మొక్కలు నాటి నీరు పోశారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ వారికి కేటాయించిన మొక్కల లక్ష్యాలను చేరుకోవాలని పచ్చదనం, పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు, జిల్లాలో శాఖల వారీగా వన మహోత్సవం లక్ష్యాలు వ్యవసాయ 1లక్ష, 60 వేల మొక్కలు, బీసీ వెల్ఫేర్ 5వేలు, పంచాయతీరాజ్ 30 వేలు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ 31 లక్ష 40 వేలు , ఎక్సైజ్ 60 వేలు, ఫారెస్ట్ 4. లక్షల 50 వేలు, మెడికల్ అండ్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ 5 వేలు, హార్టికల్చర్ అండ్ సెరికల్చర్ 1 లక్ష 30 వేలు, పరిశ్రమల శాఖ 7 వేలు, ఇంటర్ కాలేజ్ ఎడ్యుకేషన్ 3 వేలు, ఇరిగేషన్ 11 వేలు, మైనారిటీ వెల్ఫేర్ 5 వేలు, మున్సిపల్ అథారిటీస్ 2. లక్షల 50 వేలు, పోలీస్ 60 వేలు, రోడ్లు భవనాల శాఖ 10 వేలు, పాఠశాల విద్యాశాఖ 15 వేలు, గిరిజన సంక్షేమ శాఖ ఐటీడీఏ 10 వేలు, మొత్తం 43 లక్షల 51 వేల మొక్కల లక్ష్యం పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు,నాటిన మొక్కల పెంపకం సంరక్షణలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ట్రీ గార్డ్, రక్షణ ఏర్పాట్లు చేయాలని, సమయానికి నీరు అందించాలని, ఎవెన్యూ ప్లాంటేషన్, మంకీ ఫుడ్ ప్లాంట్స్ ఏర్పాటు చేసి పండ్ల మొక్కలను నాటాలని, ప్రతి గ్రామపంచాయతీ, మున్సిపల్ పరిధిలో డిమాండ్కు అనుగుణంగా మొక్కలను పెంపకం చేపట్టి వెంటనే అందించాలని, సూచించారు.ఈ వన మహోత్సవం కార్యక్రమంలో ఫారెస్ట్ డివిజనల్ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా హార్టికల్చర్ అధికారి జినుగు మరియాన్న, ఫారెస్ట్ రేంజర్ అధికారి సురేష్, స్థానిక కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నార

# ఈ నెల 21న 'నీట్-2026' పరీక్ష

## నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

## -జిల్లాలో 7 పరీక్ష కేంద్రాల ఏర్పాటు

## మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 5:15 వరకు నిర్వహణ

## పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు..



## జిరాక్స్ సెంటర్లు బంద్ చేయాలని ఆదేశం


ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

నీట్– 2026 అండర్ గ్రాడ్యుయేషన్ ప్రవేశ పరీక్షను తిరిగి ఈనెల 21న మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల 15 నిమిషాల వరకు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. నీట్ పరీక్ష నిర్వహణకు గాను జిల్లాలో 7 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల, ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల, పిఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ నల్గొండ, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఎల్లారెడ్డి గూడ నార్కెట్ పల్లి మండలం, అలాగే నార్కెట్పల్లి మండలం ఎల్లారెడ్డి గూడ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ ,సోషల్ సైన్స్ కళాశాల, సైన్స్ కళాశాల, మరియు కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాలలో మొత్తం 7 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. నీట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించడంలో భాగంగా ఈనెల 21 న పైన పేర్కొన్న పరీక్ష కేంద్రాలలో 200 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ సిఆర్పిసి, 2023 బిఎన్ఎస్ చట్టం– 163వ సెక్షన్లు అమలు చేయాలని నల్గొండ నార్కెట్ పల్లి తహసిల్దార్లను ఆదేశించారు. అంతేకాక పరీక్ష నిర్వహించే 21వ తేదీ పరీక్షలు నిర్వహించే సమయమైన మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5:15 వరకు ఎలాంటి జిరాక్స్ కేంద్రాలు తెరిచి ఉండకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు.

# ప్రభుత్వ విద్యా సంస్థలలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 18:

ప్రభుత్వ విద్యా సంస్థలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని కాసిపేట మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి భోజనశాల, అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు, వంటశాల, స్టోర్ రూమ్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, అన్ని ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, ప్రహరీ



గోడ, అదనపు గదులతో పాటు సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో ప్రభుత్వ విద్యాసంస్థలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పోషకాలతో కూడిన నాణ్యమైన ఆహారం అందించాలని, ఆహారం తయారీలో శుభ్రత నిబంధనలు పాటించాలని, నిత్యవసర సామాగ్రిని క్రమ పద్ధతిలో నిలువ చేయాలని తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ-ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి అదనపు తరగతి గదుల పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న మరమ్మత్తు పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం బెల్లంపల్లి మండల కేంద్రంలో కొనసాగుతున్న అమృత్ 2.0 నీటి ట్యాంకులు, పైప్ పర్సన్ దావ స్వాతి ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు.

# యోగా డేని విజయవంతం చేయండి

## -- జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

అక్షరకలం నల్గొండ



ఈనెల 21వ తేదీన జరిగే యోగా డేని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ఔట్డోర్ స్టేడియంలో ఆదివారం ఉదయం 6 గంటలకు జరిగే యోగా డే పోస్టర్ను ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ యోగా డేలో అధికారులతో పాటు యోగ క్రీడాకారులు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొని సామూహిక యోగా కార్యక్రమం లో పాల్గొన లని, యోగ డే ని పండుగ వాతావరణంల నిర్వహించాలని అన్నారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా యువజన క్రీడ అధికారి అక్బర్ అలీ, ఆయుష్ డాక్టర్లు బుష్రా రుచిత, డిపిఎం కళ్యాణ్, యోగా గురువులు శ్యాంసుందర్, కరుణాకర్, రాపోలు వెంకటేశ్వర్లు, సింగం ప్రవీణ్ కుమార్, శివ, మంజునాథ్, జ్యోతి, బజరంగ్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# విద్యార్థులకు నీట్ కటకటలు !

**నీట్ ఏ ముహూర్తాన ప్రవేశ పెట్టారో కానీ ఎప్పుడూ సవ్యంగా సాగడం లేదు. ఈ నెల 21 తిరిగి నీట్ నిర్వహించబోతున్నారు. ఈ క్రమంలో పరీక్షాపత్రం సిద్ధం చేసిన వారిని రహస్య ప్రాంతంలో విడిది చేయించారు. వారికి ఫోన్, టివి లాంటివి అందుబాటులో లేకుండా రహస్యంగానే ఉంచారు. గతంలో ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం ఎంసెట్ నిర్వహించుకున్నప్పుడు ఎక్కడా లోపాలు లేవు. సాఫీగా ఎంసెట్ జరిగింది. మెడికల్ కాలేజీల్లో అడ్మిషన్లు సాఫీగా సాగాయి. కానీ ఎప్పుడైతే జాతీయ స్థాయిలో నీట్ ప్రవేశ పెట్టాక గందరగోళం, పేపర్ లీక్‌లు సర్వసాధరణంగా మారింది. తాజాగా మరోమారు పేపర్ లీక్ కావడంతో ఈ నెల 21వ తేదీన తిరిగి పరీక్షను నిర్వహించబోతున్నారు. ఇప్పుడు ప్రధాని కార్యాలయం స్వయంగా పర్యవేక్షించడం చూస్తున్నాం. హెలికాప్టర్లు, విమానాలు, సిఆర్‌పిఎఫ్ బలగాల రక్షణలో పరీక్ష నిర్వహించ బోతున్నారు. నిజానికి పరీక్షకు ప్రిపేర్ అయి గతంలోనే రాసిన అనేకమంది ఇప్పుడు తమ భవిష్యత్ ఎలా ఉంటుందో అన్న గందరగోళంలో పడ్డారు. మానసికంగా వారు ఒత్తడికి గురవుతున్నారు. యూపిపిఎస్సీ పరీక్షను సక్రమంగా నిర్వహిస్తున్నప్పుడు నీట్ పరీక్షను ఎన్‌టిఎ ఎందుకు సరిగా నిర్వహించడం లేదని సుప్రీం కోర్టు గతంలోనే మొట్టి కాయలు వేసింది. నీట్ పరీక్షను పక్కాగా నిర్వహించడంలో విఫలం అయిన ఎన్‌టిఎపై చర్యలు తీసుకోకుండా విద్యార్థులపై ఒత్తిడి పెంచుతున్న తీరు సమస్యగా మారింది.**

ఇకపోతే 21న పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులు నీట్-యూజీ పరీక్ష అడ్మిట్‌కార్డుల డౌన్‌లోడింగ్ ప్రక్రియలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అడ్మిట్‌కార్డులు నీట్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని ఆ పరీక్షను నిర్వహించే 'నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ' (ఎన్‌టీఏ) ఆదివారం ప్రకటించగానే.. విద్యార్థులు భారీ సంఖ్యలో వెబ్‌సైట్‌ను సందర్శించారు. అయితే, పోర్టల్ తెరుచుకోవటానికి చాలా సమయం పడుతోందని, మధ్యలోనే నిలిచిపోతోందని, టైమ్‌ఔట్ ఎర్రర్స్‌ని చూపిస్తోందని అనేక మంది సోషల్ మీడియాలో పేర్కొన్నారు. నీట్ పేపర్ లీకేజీ, పరీక్షకు మళ్లీ సన్నద్ధం కావటంలో ఇప్పటికే తాము తీవ్రమైన మానసిక ఒత్తిడిలో ఉంటే.. ఈ సమస్యలు ఏమిటని అసహనం వ్యక్తం చేశారు. అడ్మిట్‌కార్డుల విషయంలో ఈ పరిస్థితి ఉంటే.. ఫీజు రిఫండ్ అంశంలోనూ సమస్యలు తలెత్తాయని తెలిపారు. రిఫండ్ కోసం తమ బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించిన తర్వాత కూడా.. వివరాలు ఇవ్వలేదంటూ వెబ్‌సైట్‌లో కనిపించిందని పలువురు వెల్లడించారు. మరికొందరు, తమకు తెలియకుండా.. రిఫండ్ అవసరం లేదనే ఆప్షన్‌ను సెలక్ట్ చేశామని, రిఫండ్ కోసం ఈ ఆప్షన్‌ను ఎడిట్ చేసుకునే అవకాశం కల్పించాలని ఎన్‌టీఏకు విజ్ఞప్తులు చేశారు. అడ్మిట్‌కార్డుల కోసం ప్రత్యామ్నాయ విధానాలను కూడా అందుబాటులో ఉంచాలని, బ్యాంకుఖాతాల ధ్రువీకరణ ప్రక్రియను సులభతరం చేయాలని పలువురు ఎన్‌టీఏకు సూచించారు. కాగా, ఈ ఫిర్యాదులపై ఎన్‌టీఏ సోమవారం స్పందిస్తూ.. విద్యార్థులు భారీ సంఖ్యలో సందర్శించటం వల్ల తమ సర్వర్లలో సాంకేతిక సమస్యలు తలెత్తాయని, వాటిని సరిదిద్దటానికి నిపుణులు పని చేస్తున్నారని పేర్కొంది. ఇప్పటికే 4 లక్షల మంది విద్యార్థులు అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకున్నట్లు తెలిపింది. పేపర్ లీకేజీ, తిరిగి పరీక్ష నిర్వహణ నేపథ్యంలో నీట్ విద్యార్థులకు ఫీజును రిఫండ్ చేస్తామని ఎన్‌టీఏ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇదే అదునుగా.. ఓ సైబర్ నేరస్థుడు రిఫండ్‌ల మొత్తాన్ని తన ఖాతాకు మళ్లించుకున్నాడు. బిహార్‌లోని గయ జిల్లాకు చెందిన 19 ఏళ్ల నవీన్ యాదవ్ అనే వ్యక్తి నీట్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న 150 మంది విద్యార్థుల అకౌంట్లను హ్యాక్ చేశాడు. రిఫండ్ కోసం ఆయా విద్యార్థులు ఇచ్చిన బ్యాంకు ఖాతాల వివరాల స్థానంలో తన బ్యాంకు ఖాతా వివరాలను నమోదు చేశాడు. తద్వారా ఒక్కో విద్యార్థికి రూ.1700 చొప్పున వచ్చిన రిఫండ్




మొత్తాన్ని తన ఖాతాకు మళ్లించాడు. దీనిపై ఓ విద్యార్థి తండ్రి నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు గుజరాత్‌లోని అహ్మదాబాద్ సైబర్ క్రైం బ్రాంచ్ పోలీసులు దర్యాప్తు చేయగా.. అసలు విషయం బయటపడింది. నవీన్ యాదవ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. మరోవైపు, నీట్ రీఎగ్జామ్ ప్రశ్నపత్రాలను అమ్ముతామంటూ విద్యార్థులు, తల్లిదండ్రులతో బేరసారాలు సాగిస్తున్న రాజస్థాన్‌కు చెందిన సుమేర్‌సింగ్ మీనా, ఆకాశ్‌మీనా అనే ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. టెలిగ్రాం ఛానళ్ల ద్వారా వీరు నీట్ ప్రశ్నపత్రాల గురించి ప్రచారం చేశారని, రూ.1.5 కోట్ల మేర లావాదేవీలు జరిపారని వెల్లడైంది. ఇదిలావుంటే ఈ గందరగోళం నేపథ్యంలో ఒక పరీక్ష నిర్వాణకు ఇంతగా హంగామా ఎందుకని తమిళనాడు బిజెపి మాజీ అధ్యక్షుడు, విశ్రాంత పోలీస్ అధికారి అన్నామలై ప్రశ్నించారు. పోలీసులు, హెలికాప్టర్ల వినియోగం వంటివన్నీ చేయడం, ప్రధాని కార్యాలయం సమీక్షించడం వంటివి వైఫల్యాలను ఎత్తి చూపుతున్నాయని అన్నారు. నీట్ పరీక్ష విషయంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వైఫల్యాలపై సమీక్షించాలి. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అనుసరిస్తున్న తీరుగా పటిష్టం చేయాలి. లేదా నీట్‌ను ఎత్తివేయడం మంచిది..

# ప్రజల భద్రతే ధ్యేయం.. బలగాలతో ఎస్పీ ఫ్లాగ్ మార్చ్

## మహబూబ్‌నగర్ పట్టణంలో శాంతిభద్రతలపై పోలీసుల ప్రత్యేక దృష్టి

**మహబూబ్‌నగర్, జూన్ 18 (అక్షరకలం):**

ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో మహబూబ్‌నగర్ పట్టణంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ ఆధ్వర్యంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ (ర్యాఫ్) బలగాలతో కలిసి భారీ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ స్వయంగా బలగాలను సమీక్షిస్తూ ప్రజల్లో భద్రతా భావన పెంపొందించేందుకు పోలీసు శాఖ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఫ్లాగ్ మార్చ్ ఓల్డ్ డీఈఓ కార్యాలయం, రైల్వే స్టేషన్, ఎర్రసత్యం క్రాస్ రోడ్, బోయపల్లి గేట్, తెలంగాణ చౌరస్తా, న్యూ బస్ స్టాండ్, మల్లికార్జున చౌరస్తా తదితర ప్రధాన ప్రాంతాల్లో సాగింది. ప్రజా రద్దీ అధికంగా ఉండే ప్రాంతాల్లో పోలీసులు నిరంతరం అప్రమత్తంగా నిఘా కొనసాగిస్తున్నట్లు ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ డి. జానకి మాట్లాడుతూ జిల్లాలో



శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో జీవించేలా పోలీసు యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తోందని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు, నేరాలను సమర్థవంతంగా అరికట్టడంతో పాటు ప్రజల్లో భద్రతా భావన పెంపొందించడమే ఫ్లాగ్ మార్చ్ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రజా రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించిన ఎస్పీ, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం కీలకమని, పోలీసు శాఖ ప్రజలతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ డీఎస్పీ వెంకటేశ్వర్లు, టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇజాజుద్దీన్, ర్యాఫ్ అసిస్టెంట్ కమాండెంట్, సిబ్బంది పాల్గొన్నారు.

## కాలేజ్ హాస్టల్ లో విద్యార్థుల సంఖ్యకు అనుకూలంగా సీట్లు పెంచాలని డిమాండ్

**యు స్ ఫ్ ఐ ఆధ్వర్యంలో జిల్లా షెడ్యూల్ కులాల శాఖ అధికారి ఇంఛార్జ్ సంపత్ కి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది**

**యు స్ ఫ్ ఐ గుడికందుల రవి జిల్లా కార్యదర్శి**

**అక్షర కలం సిద్దిపేట జూన్ 18:**

జిల్లాలోని బాలికల మరియు బాలురుల విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా హాస్టల్ సీట్లను తక్షణమే పెంచాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యు స్ ఫ్ ఐ సిద్దిపేట జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. జిల్లా షెడ్యూల్ కులాల శాఖ అధికారి డి స్ స్ ఓ ఇంచార్జ్ సంపత్ కి యు స్ ఫ్ ఐ సిద్దిపేట జిల్లా కమిటీ ఈరోజు ఒక వినతి పత్రాన్ని సమర్పించింది. ఈ సందర్భంగా యు స్ ఫ్ ఐ జిల్లా కార్యదర్శి గుడికందుల రవి మాట్లాడుతూ. ప్రస్తుతం ఉన్నత చదువుల కొరకు, డిగ్రీ, ఇంటర్ కోర్సుల కోసం వివిధ ప్రాంతాల నుండి ఎంతోమంది పేద



విద్యార్థులు ఇంట్లో పరిస్థితిల వలన హాస్టలోకి వస్తున్నారని తెలిపారు. అయితే, ఇక్కడి హాస్టళ్లలో తగినన్ని సీట్లు లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బయట ప్రైవేట్ రూములు తీసుకుని చదువుకునే ఆర్థిక స్థోమత లేక, వసతి దొరకక ఎంతోమంది పేద విద్యార్థులు తమ చదువులను మధ్యలోనే మానేసే పరిస్థితి ఎదురవుతోందని అన్నారు. ప్రభుత్వాలు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, అవసరమైతే జిల్లాలోని అన్ని హాస్టల్లలో బయట అదనంగా మరొక హాస్టల్‌ను ప్రారంభించి వసతి కల్పించాలని కోరారు. ఈ విషయంపై అధికారులు వెంటనే స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలి. ఈ సమస్యపై అధికారులు తక్షణమే చొరవ తీసుకోకపోతే, విద్యార్థుల హక్కుల కోసం యు స్ ఫ్ ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యు స్ ఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరి జశ్వంత్ జిల్లా నాయకులు వినయ్,శర్మ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యతోనే భావితరాలకు ఉజ్వల భవిష్యత్

## మహబూబ్‌నగర్‌లో ఆర్కిడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్, జూన్ 18 (అక్షరకలం):**

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం ప్రతి విద్యాసంస్థ ప్రధాన లక్ష్యంగా ఉండాలని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ నగరంలోని బైపాస్ రోడ్ సమీపంలో నూతనంగా నిర్మించిన ఆర్కిడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌ను గురువారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో నాణ్యమైన విద్య ఎంతో అవసరమని పేర్కొన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల



విద్యార్థులకు సమాన విద్యా అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. ఆధునిక సదుపాయాలు, సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యాసంస్థలు విద్యార్థుల్లో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, ప్రతిభను వెలికితీయడంలో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. ఆర్కిడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ వంటి విద్యాసంస్థలు మహబూబ్‌నగర్ విద్యారంగ అభివృద్ధికి కొత్త ఊపునిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ, ఆధునిక సాంకేతికతతో కూడిన



సమగ్ర విద్యను అందిస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి ఉంటామని తెలిపింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ యాదవ్, పాఠశాల డైరెక్టర్లు రవి నాయక్, నర్సింహ, మనోహర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నమో యువ కాన్ క్లేవ్ గోడపత్రిక ను ప్రారంభించిన - బిజేపీ జిల్లా అధ్యక్షులు దుప్పల్లి నారాయణ బిజెపి జిల్లా ముఖ్య నాయకులతో కలిసి

**వనపర్తి జూన్ 18 ప్రతినిధి అక్షర కలం వై రమేష్**

యువ మోర్చా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు గురువారం వనపర్తి బీజేపీ జిల్లా కార్యాలయంలో నమో యువ కాన్ క్లేవ్ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్(గోడపత్రిక) యువ మోర్చా వనపర్తి జిల్లా అధ్యక్షులు నల్లవోతుల అరవింద్, బీజేపీ జిల్లా అధ్యక్షులు దుప్పల్లి నారాయణ జిల్లా ముఖ్య నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు. డి నారాయణ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో గత 12 ఏళ్లుగా దేశం సాధించిన అభివృద్ధి, సుశాసనం యువత సాధికారత అంశాలను గ్రీన్ జెడ్ యువతకు చేరవేయడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని యువతను దేశ నిర్మాణంలో భాగస్వాములను చేయడంస్టార్టప్‌లు, ఆవిష్కరణలు టెక్నాలజీ రంగాల్లో ఉన్న అవకాశాలపై అవగాహన కల్పించడంతో పాటు వికసిత భారత్ లక్ష్య సాధనలో యువత పాత్రను మరింత పెంపొందించడంనాయకత్వ లక్షణాలు, నైపుణ్యాభివృద్ధి స్కిల్ డెవలప్మెంట్ ఉపాధి అవకాశాలపై దృష్టి కాన్ క్లేవ్



సారించడం ప్రధాన ఉద్దేశం అని పేర్కొన్నారు. జిల్లా యువ మోర్చా అధ్యక్షులు నలవోతుల అరవింద్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 12 ఏళ్ల విజయవంతమైన పాలనపై రాష్ట్ర యువమోర్చా ఆధ్వర్యంలో జూన్ 20 శనివారం ఉదయం 10 గంటలకు కాన్ క్లేవ్ జిల్లా సమావేశం వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తున్నాము. జిల్లాలోని యువత అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్. లోకనాథ్ రెడ్డి, రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకటరెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతూరి బుడ్డన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు ఎస్సీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు ఆగపోగు కుమార్ జిల్లా అధికార ప్రతినిధి నక్క మహేష్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు గంధం ప్రవీణ్, పట్టణ నాయకులు గోపీనాథ్, యువ మోర్చా నాయకులు వెంకటేష్ నాయక్, చిలుక నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ( ఎస్ఐఆర్ )-2026 - - ఒకటి కంటే ఎక్కువ ఓటరు నమోదుల నివారణపై అవగాహన కల్గి ఉండాలి.....

**మెదక్ /కొల్చారం జూన్18(అక్షర కలం):-**


భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ( ఎస్ఐఆర్ )-2026 కార్యక్రమంనిర్వహించబడుతున్న సందర్భంగా, ప్రజలు , రాజకీయ పార్టీలు ఓటరు నమోదుకు సంబంధించిన చట్టపరమైన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. ప్రజాప్రాతినిధ్య చట్టం, 1950 లోని సెక్షన్లు 17, 18 మరియు 31 ప్రకారం: సెక్షన్ 17: ఏ వ్యక్తి ఒకటి కంటే ఎక్కువ నియోజకవర్గాల ఓటరు జాబితాలలో పేరు నమోదు చేసుకోవడానికి అర్హుడు కాదు అని అన్నారు. సెక్షన్ 18: ఒకే నియోజకవర్గంలోని ఓటరు జాబితాలో ఒకటి కంటే ఎక్కువ సార్లు పేరు నమోదు చేసుకోవడానికి ఏ వ్యక్తికీ అర్హత లేదనీ,సెక్షన్ 31: ఓటరు జాబితా తయారీ, సవరణ, సరిదిద్దడం, పేరు చేర్పు లేదా తొలగింపుకు సంబంధించి ఎవరైనా కావాలని తప్పుడు సమాచారం లేదా అసత్య ప్రకటన సమర్పించినట్లయితే, వారికి ఒక సంవత్సరం వరకు జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధించబడే అవకాశం ఉందన్నారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం సందర్భంగా ఓటర్లు తమ పేరు ఒకే చోట మాత్రమే నమోదు అయి ఉందో లేదో పరిశీలించుకోవాలని, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదై ఉంటే సంబంధిత ఎన్నికల నమోదు అధికారిని సంప్రదించి సరిచేసుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధులు ,ప్రజలు ఈ నిబంధనలపై



విస్తృత అవగాహన కలిగి ఉండాలని, స్వచ్ఛమైన ఖచ్చితమైన ఓటరు జాబితాల తయారీలో సహకరించాలని కోరారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట



## సెమీఫైనల్‌లో సింధుకు ఓటమి

### యమగుచి చేతిలో పరాజయం


### టోర్నమెంట్ నుంచి నిష్క్రమణ



భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధుకు మరో ఎదురుదెబ్బ తగిలింది. 2026 ఆస్ట్రేలియా ఓపెన్? సెమీఫైనల్? మ్యాచ్?లో ఓడిపోయింది. శనివారం జరిగిన సెమీస్?లో జపాన్ క్రీడాకారిణి అకానె యమగుచిని ఢీకొట్టిన సింధు 22-20, 21-12 తేడాతో ఓడిపోయి టోర్నమెంట్ నుంచి నిష్క్రమించింది. దీంతో 2026లో తొలి టైటిల్ కోసం సింధు ఎదురుచూపులు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ మ్యాచ్?లో తొలి సెట్ హోరాహోరీగానే సాగింది. యమగుచికి సింధు అద్భుతంగా బదులిచ్చింది. బ్రేక్ టైమ్? దాకా సింధునే ఆధిక్యంలో ఉంది. అయితే విరామం తర్వాత యమగుచి పుంజుకుంది. వరుసగా ఆరు పాయింట్లు గెలుచుకుని మ్యాచ్‌పై పట్టు సాధించింది. సింధు కూడా తిరిగి పుంజుకుని మళ్లీ లీడ్?లోకి వచ్చింది. ఇలా ఈ సెట్? చివరిదాకా ఉత్కంఠభరితంగా సాగింది. ఆఖరికి సింధు 22- 20 తేడాతో మొదటి సెట్‌ను కోల్పోయింది. ఇక రెండో సెట్ దాదాపు వన్?సైడ్?గా మారింది. యమగుచి ఆరంభం నుంచే ఆధిపత్యం చెలాయించింది. వరుసగా ఏడు పాయింట్లు రాబట్టి 13- 6తో మ్యాచ్‌పై పట్టు నిలుపుకుంది. ఆ తర్వాతా జోరు కొనసాగించిన యమగుచి రెండో సెట్?ను 12- 21 భారీ తేడాతో నెగ్గి మ్యాచ్?లో విజయం సాధించింది. వరసగా రెండు సెట్లలో నెగ్గిన యమగుచి ఫైనల్?కు దూసుకెళ్లింది. ఇక రేపు జరగనున్న ఫైనల్‌లో యమగుచి, థాయ్‌లాండ్‌కు చెందిన పోర్న్‌పావి చోచువాంగ్‌తో తలపడనుంది.కాగా, ఈ ఏడాది సింధు ఇప్పటిదాకా ఒక్క టైటిల్ కూడా నెగ్గలేదు. ఆమె ఈ టోర్నీకి ముందు సింగపూర్, థాయ్?లాండ్, ఇండోనేసియా ఓపెన్ సూపర్ టోర్నీల్లో క్వార్టర్ ఫైనల్? దాకా వెళ్లింది. కానీ క్వార్టర్స్?లో ఓడిపోయింది. ఇక మలేసియా ఓపెన్ 500లోనూ సెమీఫైనల్? దాకా చేరుకుంది.

## జీ5లో ఫిఫా వరల్డ్ కప్..

ఫిఫా వరల్డ్ కప్ 2026 ప్రారంభానికి కొన్ని రోజుల ముందే ఇండియాలోని ఫుట్‌బాల్ ఫ్యాన్స్‌కు ఒక బిగ్ గుడ్ న్యూస్ అందింది. ఇండియాకు చెందిన ప్రముఖ బ్రాడ్‌కాస్టర్లు ఫిఫా సంస్థతో రేట్ల విషయంలో చర్చల లూప్‌లో ఇరుక్కుపోయిన వేళ, జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుంది. తన సరికొత్త స్పోర్ట్స్ ఛానెల్ 'యునైట్8'), డిజిటల్ ప్లాట్‌ఫామ్ జీ5 ల ద్వారా ఈ మెగా టోర్నీని ఇండియాలో టెలికాస్ట్ చేయనుంది. ఈ బిగ్ డెసిషన్ వెనుక ఉన్న లాంగ్ టర్మ్ విజన్ గురించి యునైట్8 స్పోర్ట్స్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ భవేష్ జనవ్లేకర్ తాజాగా ఒక ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ఫిఫా వరల్డ్ కప్ రైట్స్ కోసం ఇతర పెద్ద నెట్‌వర్క్‌లు వెనకడుగు వేసినా జీ గ్రూప్ ఎందుకు ముందుకు వచ్చిందనే దానికి భవేష్ క్లారిటీ ఇచ్చారు. స్పోర్ట్స్ అనేది తమకు షార్ట్ టర్మ్ గేమ్ కాదని, మార్కెట్ శబ్దాలను పట్టించుకోకుండా లాంగ్ టర్మ్ స్ట్రాటజిక్ నమ్మకంతోనే ఈ డెసిషన్ తీసుకున్నట్లు స్పష్టం చేశారు. ఫిఫా వరల్డ్ కప్ అనేది కేవలం ఒక టోర్నమెంట్ మాత్రమే కాదని, గ్లోబల్ స్పోర్ట్స్ ఇండస్ట్రీలో ఒక స్ట్రాంగ్ ఫౌండేషన్ క్రియేట్ చేయడానికి ఇది హెల్ప్ అవుతుందని చెప్పారు. ఇండియాలో యంగ్ అండ్ డిజిటల్ వ్యూయర్స్ ఇంట్రెస్ట్స్ మారుతున్నాయని, అందువల్ల మల్టీలింగ్వల్ కవరేజ్, రీజనల్ లాంగ్వేజెస్ సపోర్ట్‌తో ఈ మ్యాచ్‌లను అందరికీ అందుబాటులోకి తెస్తున్నట్లు వివరించారు. ఇండియాలో కేవలం క్రికెట్ మాత్రమే కాకుండా ఫుట్‌బాల్, కబడ్డీ లాంటి ఆటలకు కూడా విపరీతమైన క్రేజ్ పెరుగుతోందని భవేష్ అన్నారు. వెస్ట్ బెంగాల్, కేరళ, గోవా, నార్త్ ఈస్ట్ రాష్ట్రాల్లో ఫుట్‌బాల్‌కు ఒక కల్చరల్ కనెక్ట్ ఉందని గుర్తు చేశారు. ఆల్రెడీ జీ5 ద్వారా కలకత్తా ఫుట్‌బాల్ లీగ్, బెంగాల్ సూపర్ లీగ్ లను ప్రసారం చేసి సక్సెస్ అయ్యామని చెప్పారు. ఐఎల్‌టి20, యూపీ కబడ్డీ లీగ్ లాంటి ప్రాపర్టీస్ ద్వారా ఇండియా అంతటా అన్ని ప్రాంతాల ఆడియన్స్‌కు రీచ్ అవ్వడమే తమ టార్గెట్ అని వెల్లడించారు. టైమ్ జోన్ తేడాల వల్ల రాత్రి పూట మ్యాచ్‌లు ఉన్నప్పటికీ, ఇండియాలోని క్రేజీ ఫుట్‌బాల్ లవర్స్ ఖచ్చితంగా లైవ్ చూస్తారనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.



## పరాగ్వేను 4-1 తేడాతో చిత్తు చేసిన అమెరికా

ప్రపంచంలోనే అతిపెద్ద ఫుట్‌బాల్ టోర్నమెంట్ 2026 ఫిఫా వరల్డ్ కప్‌లో ఆతిథ్య అమెరికా జట్టు అద్భుతమైన బోణీ కొట్టింది. శుక్రవారం జరిగిన తొలి మ్యాచ్‌లోనే పరాగ్వే జట్టును 4-1 తేడాతో చిత్తుచేసి టోర్నీలో మొదటి విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. సదరన్ కాలిఫోర్నియాలోని సోఫీ స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌కు అభిమానులు భారీగా తరలివచ్చారు. 1994 తర్వాత మళ్లీ అమెరికా గడ్డపై ఫిఫా వరల్డ్ కప్ మ్యాచ్ జరగడంతో ఫ్యాన్స్ స్టేడియంను హోరెత్తించారు. ఆ అంచనాలకు తగ్గట్టుగానే అమెరికా ఆటగాళ్లు మైదానంలో చెలరేగిపోయారు. మ్యాచ్ మొదలైన ఏడో నిమిషంలోనే అమెరికా గోల్స్ ఖాతా తెరిచింది. అమెరికా స్టార్ ఆటగాడు పులిసిక్ ఇచ్చిన అద్భుతమైన పాస్‌ను వెస్టన్ మెక్కెన్నీ అందుకోగా పరాగ్వే ఆటగాడు డామియన్ బొబాడిల్లా పొరపాటున చేసిన సెల్ఫ్ గోల్?తో అమెరికాకు 1-0 లీడ్ దక్కింది. ఆ తర్వాత 31వ నిమిషంలో ఫోలారిన్ బలోగున్ అమెరికాకు రెండో గోల్ అందించాడు. హాఫ్ టైమ్ ముగిసే సమయానికి బలోగున్ మరోసారి పరాగ్వే డిఫెండర్లను ఏమార్చి అద్భుతమైన గోల్ చేశాడు. దీంతో ఫస్ట్ హాఫ్ పూర్తయ్యే సరికి అమెరికా 3-0 ఆధిక్యంలోకి వెళ్లిపోయి మ్యాచ్‌ను తమ కంట్రోల్?లోకి తీసుకుంది. సెకెండ్? హాఫ్‌లో 73వ నిమిషంలో పరాగ్వే ఆటగాడు మౌరిసియో గోల్ కొట్టాడు. దీంతో అమెరికా లీడ్ 3-1కి తగ్గింది. ఆట అదనపు సమయంలో అమెరికా (90ం8 నిమిషాల వద్ద) ప్లేయర్ గివోన్ని రీనా అదిరిపోయే గోల్ కొట్టి 4-1 తేడాతో తన జట్టును గెలిపించాడు. పరాగ్వే (37 శాతం)తో పోలిస్తే బంతిపై నియంత్రణ యూఎస్?కే (63 శాతం) ఎక్కువగా ఉంది. ఈ మ్యాచ్‌లో అమెరికా విన్నింగ్ గోల్స్ వెనుక కీ రోల్ ప్లే చేసిన పులిసిక్ ఫస్ట్ హాఫ్ చివర్లో గాయపడ్డాడు. పరాగ్వే ఆటగాళ్లు బంతిని లాక్కునే క్రమంలో అతని కాలిపై గట్టిగా తన్నడంతో కోచ్ మారిసియో పోచెట్టినో వెంటనే అలర్ట్ అయ్యాడు. టోర్నీ ఇంకా చాలా రోజులు ఉండటంతో ఎలాంటి రిస్క్ తీసుకోకుండా హాఫ్ టైమ్‌లోనే పులిసిక్‌ను మైదానం నుంచి బయటకు పిలిపించి అతని స్థానంలో సెబాస్టియన్ బెర్హాల్టర్‌ను గ్రౌండ్ లోకి దించాడు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# సినిమా

CINEMA




## మా ఇంటి బంగారం సమంత కోసం వెయిటింగ్

మా ఇంటి బంగారం' చిత్రంతో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతోంది నటి సమంత. ఆమె ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమాని నందినీ రెడ్డి తెరకెక్కించారు. ట్రలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై రాజ్ నిడిమోరు, సమంత, హిమాంక్ దువ్వూరు నిర్మించారు. దిగంత్, గుల్షన్ దేవయ్య, గౌతమి తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రం ఈ నెల 19న విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఇది సెన్సార్ పనులు పూర్తి చేసుకుని యూఏ సర్టిఫికెట్‌ను అందుకుంది. ఈ విషయాన్ని చిత్ర బృందం సామాజిక మాధ్యమాల ద్వారా ప్రకటించింది. 'కుటుంబ భావోద్వేగాలతో నిండిన యాక్షన్ చిత్రమిది. ప్రేక్షకులు పెట్టే డబ్బులకు.. వెచ్చించే సమయానికి.. అన్నింటికీ న్యాయం చేసేలా ఉంటుంది'




## హిట్ అండ్ రన్ ..క్రైమ్ థ్రిల్లర్

సంజయ్ రావ్, నటాషా సింగ్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న చిత్రం 'హిట్ అండ్ రన్'. క్రైమ్, థ్రిల్లర్ జానర్‌లో రాబోతున్న ఈ సినిమాను సతీష్ రెడ్డి అల్లం, కె. శేఖర్ నిర్మిస్తున్నారు. ఈ మూవీకి సాయి కృష్ణ సాగర్ దర్శకత్వం వహిస్తున్నారు. రీసెంట్‌గా రిలీజ్ చేసిన సంజయ్ రావ్ పాత్ర, ఫస్ట్ లుక్ పోస్టర్ అందరినీ ఆకట్టుకున్నాయి. 'హిట్ అండ్ రన్' కాన్సెప్ట్ తెలిసేలా రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ అందరిలోనూ అంచనాలు పెంచేసింది. తాజాగా రకుల్ ప్రీత్ సింగ్ 'హిట్ అండ్ రన్' సినిమాలోని హీరోయిన్ పాత్రకు సంబంధించిన లుక్‌ను రివీల్ చేశారు. నటాషా సింగ్ ఈ సినిమాలో రిపోర్టర్ సాక్షి అనే పాత్రలో కనిపించనున్నారు. పోస్టర్‌లో కనిపిస్తున్న కారు, వెనకాల ఉన్న డీటైల్స్ అన్నీ కూడా ఇంట్రెస్టింగ్‌గా ఉన్నాయి. ఇక హీరోయిన్ లుక్ కూడా చాలా డిఫరెంట్‌గా కనిపిస్తోంది. త్వరలోనే మేకర్స్ 'హిట్ అండ్ రన్' టీజర్‌తో అందరినీ మెస్మరైజ్ చేయనున్నారు. ఈ సినిమాకి ప్రిన్స్ హెన్రీ సంగీతాన్ని అందిస్తున్నారు. డి. వెంకట్ ప్రభు ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. ఇదిలా ఉంటే... ఇప్పటికే మోడల్‌గా రాణిస్తూ, పలు కమర్షియల్ యాడ్స్ లో నటిస్తున్న నటాషా సింగ్ తెలుగులో 'హైలెస్సో' మూవీలోనూ యాక్ట్ చేస్తోంది. సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న ఈ మూవీలో నటాషాతో పాటు నక్ష శరణ్ హీరోయిన్ నటిస్తోంది. అలానే అక్షర గౌడ కీలక పాత్ర పోషిస్తోంది. 'హైలెస్సో' మూవీ తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ భాషల్లోనూ విడుదల కానుంది. 'హిట్ అండ్ రన్, హైలెస్సో' చిత్రాలతో నటాషా ఎలాంటి గుర్తింపు తెచ్చుకుంటుందో చూడాలి.



## ఆల్ఫా టీజర్ విడుదల

### భారీ యాక్షన్ సీన్లఓ కొత్తగా ఆలియా భట్

యశ్‌రాజ్ ఫిలిమ్స్ స్పై యూనివర్స్ నుంచి వస్తున్న 7వ సినిమా 'ఆల్ఫా' టీజర్ బుధవారం విడుదలైంది. శివ్ రావల్ దర్శకత్వంలో భారీ యాక్షన్ చిత్రంగా వస్తున్న ఈ సినిమాలో అలియా భట్ మునుపెన్నడూ చూడని సరికొత్త లుక్‌లో కనిపించింది. ఈ టీజర్‌లో అలియా భట్ ఒక ట్రైన్డ్ కిల్లర్‌గా శత్రువులపై విరుచుకుపడుతూ కనిపించగా, బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ ఆమెకు తండ్రిగా ఒక ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాలో అలియా భట్ కేవలం ఒక సాధారణ అమ్మాయిలా కాకుండా, చిన్నప్పటి నుంచే పోరాటాల మధ్య పెరిగిన ఒక ప్రమాదకరమైన హంతకురాలిగా కనిపించబోతుంది. భారీ యాక్షన్ సీన్లు, గన్‌÷ట్లు, ÷టింగ్‌లతో ఆమె అదరగొట్టింది. ఈ టీజర్ సినిమాలోని యాక్షన్‌ను చూపించడమే కాకుండా, అలియా భట్, బాబీ డియోల్ పాత్రల మధ్య ఉండే బలమైన బంధాన్ని కూడా చూపిస్తోంది. మరోవైపు ఈ సినిమాలో మరో హీరోయిన్ శర్వరి కూడా నటిస్తోంది. రాబోయే రోజుల్లో ఆమె పాత్రకు సంబంధించిన వివరాలను చిత్ర బృందం ప్రకటించనుంది. బాలీవుడ్‌లో ఇద్దరు హీరోయిన్లు ముఖ్య పాత్రల్లో నటిస్తున్న అరుదైన భారీ యాక్షన్ సినిమా ఇది. యాక్షన్, సెంటిమెంట్, సస్పెన్స్, కామెడీ కలబోతగా వస్తున్న ఈ సినిమాలో అనిల్ కపూర్ కూడా ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు. ఈ మోస్ట్ అవేటెడ్ స్పై థ్రిల్లర్ మూవీ 2026, జూలై 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# ప్రభుత్వ బడులను కాపాడుకునే బాధ్యత మనదే

--- సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్



అక్షరకలం దేవరకొండ

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ముఖ్యంగా గ్రామస్తులంతా ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని మైనంపల్లి గ్రామ సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్ పిలుపునిచ్చారు. గురువారం దేవరకొండ శాసనసభ్యులు (ఎమ్మెల్యే) బాలునాయక్ ఆదేశాలు, సూచనల మేరకు సర్పంచ్ రాంసింగ్ నాయక్ ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల వ్యామోహానికి దూరంగా ఉంటూ, మైనంపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో తన కుమార్తె కొర్ర గీతికను నాలుగో (4వ) తరగతిలో అడ్మిషన్ చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాంసింగ్ నాయక్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధనతో పాటు నిపుణులైన ఉపాధ్యాయులు ఉంటారని అన్నారు. ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు తమ పిల్లలను ప్రభుత్వ బడులకు పంపడం ద్వారా ఇతరులకు ఆదర్శంగా నిలవవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలల మనుగడకు, వాటి అభివృద్ధికి తమ వంతు ప్రయత్నం చేయాలని ఆయన కోరారు. సర్పంచ్ తీసుకున్న ఈ నిర్ణయం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ కూతురి అడ్మిషన్ సందర్భంగా పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొర్ర గౌతమి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు జగదీష్, అంగన్‌వాడీ టీచర్ కమలమ్మ, పాల్గొన్నారు.

# ఎం .పి .ఎల్ పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని తాహసిల్దార్‌కు వినతి



అక్షర కలం : చిట్యాల

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని వట్టిమర్తి శివారులో గల ఎం .పి .ఎల్ పరిశ్రమ నుండి వస్తున్న భారీ కాలుష్యం, నల్లని పొగ, బూడిదపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ చిట్యాల తాహసిల్దార్ విజయ్ కుమార్‌కు బీఆర్ఎస్ పార్టీ నాయకులు గురువారం వినతి పత్రం అందజేశారు. ?ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎం. పి. ఎల్ పరిశ్రమ నుండి వెలువడుతున్న కాలుష్యం కారణంగా చిట్యాల మున్సిపాలిటీ మరియు వట్టిమర్తి పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గాలి పూర్తిగా కాలుష్యం కావడం వల్ల చిన్న పిల్లలు, వృద్ధులు తీవ్రమైన శ్వాసకోశ ఇబ్బందులతో పాటు చర్మ వ్యాధుల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో ప్రజల ఆరోగ్యం మరింత ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, సదరు పరిశ్రమపై కఠిన చర్యలు చేపట్టాలి. చిట్యాల మున్సిపాలిటీ ప్రజలను కాలుష్య కోరల నుండి కాపాడి, వారి ఆరోగ్య భద్రతను పర్యవేక్షించాలి. పరిశ్రమ యాజమాన్యంపై అధికారులు తగిన చర్యలు తీసుకోని యెడల, బీఆర్ఎస్ పార్టీ తరపున ప్రజల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు, ధర్నాలు, రాస్తారోకోలు చేపడతామని నాయకులు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ వినతిపత్రం సమర్పించిన వారిలో మున్సిపల్ సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండే సైదులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, 10వ వార్డు కౌన్సిలర్ నిమ్మలగోటి శ్రీనివాస్, 2వ వార్డు కౌన్సిలర్ ఎస్కే షబానా అజీముద్దీన్, 9వ వార్డు బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆగు అశోక్ యాదవ్, కునూరి శంకర్, ఉప్పలపల్లి నగేష్, జిట్ట కృష్ణ, మద్ది మధు, ఎస్కే జాంగిర్, సిల్వేరు యశ్వంత్, జిట్ట శేఖర్ మరియు ఇతర బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాఠశాలల అనుమతులపై సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు

అక్షరకలం చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నడుస్తున్నాయా లేదా అనే అంశాలపై పూర్తి సమాచారం ఇవ్వాలని కోరుతూ బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ -2005) కింద దరఖాస్తు సమర్పించింది.? గుర్తింపు లేని, గడువు ముగిసిన పాఠశాలల వివరాలు, తనిఖీ నివేదికలు అందించాలి. అగ్నిమాపక, భవన భద్రతా ధ్రువపత్రాల వివరాలు వెల్లడించాలి. నిబంధనలు ఉల్లంఘించిన పాఠశాలలకు జారీ చేసిన నోటీసులు, తీసుకున్న చర్యల రికార్డులను ఇవ్వాలి. విద్యార్థుల ప్రాణ భద్రత, విద్యా ప్రమాణాల పరిరక్షణ, ప్రభుత్వ శాఖలలో పారదర్శకత కోసమే ఈ దరఖాస్తు చేశాం. నిబంధనలు ఉల్లంఘించే విద్యాసంస్థలపై అధికారులు తక్షణమే



చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్వి నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ముట్టుకులోజు రాఘవ, కోశాధికారి మొహమ్మద్ ఫరాన్, నాయకులు గంగాదేవి శివ, ఉదారి రాకేష్, అత్తు, జున్ను తదితరులు పాల్గొన్నారు.

# తీవ్రమైన పేగు చీలిక, సెప్సిస్ రోగికి యశోదలో అరుదైన శస్త్రచికిత్స

అక్షరకలం నల్గొండ

మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు అత్యంత క్లిష్టమైన అత్యవసర శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి తీవ్రమైన పేగు చీలిక, సెప్సిస్, బహుళ అవయవ సమస్యలతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న 55 ఏళ్ల రోగి ప్రాణాలను కాపాడినట్లు మలక్పేట యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు వెంకట శ్రీపతి, గుప్త శశిధర్ రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని శాలిని రెసిడెన్సులో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలోని చిట్యాలకు చెందిన వుయ్యాల నర్సింహా అనే రోగి గత కొన్ని రోజులుగా తీవ్రమైన కడుపు దిగువ భాగ నొప్పి,వణుకులతో కూడిన జ్వరం, ఆకలి లేకపోవడం,మల విసర్జన కాకపోవడం వంటి సమస్యలతో బాధపడుతున్నాడు. ఇతర ఆసుపత్రిలో లాపరోస్కోపిక్ అప్పెండిక్స్ శస్త్రచికిత్స అనంతరం పరిస్థితి మరింత విషమించడంతో మెరుగైన చికిత్స కోసం మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. సమగ్ర వైద్య పరీక్షలు, స్కానింగ్, ల్యాబ్ పరిశోధనల అనంతరం రోగికి సెప్సిస్ విత్ మోడ్స్, సీకల్ పర్ఫొరేషన్ (పేగు చీలిక), అప్పెండిక్యులర్ అబ్సెస్ ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. రోగి పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా ఉండటంతో వెంటనే అత్యవసర శస్త్రచికిత్స



చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అత్యంత అరుదైన అత్యాధునిక అత్యవసర శస్త్రచికిత్స కావడంతో డా. వెంకటేష్ శ్రీపతి, కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ ఆధ్వర్యంలో రోగికి ఎమర్జెన్సీ ఎక్స్‌ప్లోరేటరీ లాపరోటమీ, రైట్ హెమికోలెక్టమీ, ఐలియోట్రాన్స్‌వర్స్ సైడ్-టు-సైడ్ అనాస్టమోసిస్ ఈ శస్త్రచికిత్సను జనరల్ అనస్థీషియా కింద విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. రోగికి డయాబెటిస్, హైబీపీ వంటి సమస్యలు ఉండటంతో చికిత్స మరింత క్లిష్టమైంది. మల్టీడిసిప్లినరీ వైద్య నిర్వహణ, నిరంతర పర్యవేక్షణతో రోగి ఆరోగ్యంగా కోలుకున్నాడు. మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న అత్యాధునిక జీర్ణాశయ శస్త్రచికిత్స నైపుణ్యం, అత్యవసర క్రిటికల్ కేర్ సేవలు, సమన్వయ వైద్య విధానానికి నిదర్శనమని వారు పేర్కొన్నారు. తెలంగాణలో అత్యాధునిక గ్యాస్ట్రోఇంటెస్టినల్ శస్త్రచికిత్సలు, ఎమర్జెన్సీ క్రిటికల్ కేర్,మినిమల్లి ఇన్వేసివ్ ప్రొసీజర్లలో యశోదా ఆసుపత్రి అగ్రగామిగా నిలుస్తోందని తెలిపారు. అత్యాధునిక మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లు, వరల్డ్ క్లాస్ ఐసీయూ సదుపాయాలు, 24 గంటల అత్యవసర వైద్య సేవలు, అనుభవజ్ఞులైన నిపుణుల బృందం సహకారంతో ప్రాణాపాయ పరిస్థితులను కూడా వేగంగా, సమర్థవంతంగా ఎదుర్కొంటున్నామని తెలిపారు. క్లిష్టమైన కేసులను విజయవంతంగా నిర్వహించడం ద్వారా రోగి-కేంద్రిత వైద్య సేవలు, అత్యాధునిక సాంకేతికత, మానవీయ వైద్య సంరక్షణ అందించడంలో యశోదా ఆసుపత్రులు తమ నిబద్ధతను మరోసారి చాటుకున్నాయని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో యశోద హాస్పిటల్ వైద్యుడు డాక్టర్ కళాధర్, ఏనుగు వాసుకిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాల వ్యాధులు ప్రబలే ఛాన్స్... అప్రమత్తంగా ఉండండి

## వైద్యారోగ్య శాఖ సిబ్బందికి డీఎంహెచ్ఓ డాక్టర్ రాహుల్ ఆదేశాలు

## ముఖ హాజరు తప్పనిసరి.. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

## ఈనెల 28న ప్రతి చిన్నారికీ పల్స్ పోలియో చుక్కలు వేయాల్సిందే

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

వర్షాకాలం ముంచుకొస్తున్న వేళ.. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యారోగ్య శాఖ యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టింది. నీటి కాలుష్యం వల్ల వచ్చే డయేరియా (నీళ్ల విరోచనాలు), నిల్వ నీటితో పెరిగే దోమల వల్ల వచ్చే డెంగ్యూ, మలేరియా వంటి మహమ్మారుల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ రాహుల్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కార్యాలయంలో మెడికల్ ఆఫీసర్ల అత్యవసర సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.





వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది విధిగా సమయపాలన పాటించాలని, లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. అందరూ ముఖ గుర్తింపు (ఫేషియల్ బయోమెట్రిక్) హాజరు ద్వారా విధుల్లో చేరాలని, ప్రజలకు 24 గంటలూ అందుబాటులో ఉండాలని ఖరాకండిగా చెప్పారు. ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటినీ సందర్శించాలి. డయేరియా లక్షణాలు, నివారణపై అవగాహన కల్పించాలి. ప్రతి గ్రామంలోనూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్ల నిల్వలను సిద్ధంగా ఉంచాలి. వాటిని ఎలా వాడాలో ప్రజలకు ప్రాక్టికల్‌గా వివరించాలని సూచించారు. దోమల ఉత్పత్తి స్థావరాలను ధ్వంసం చేయాలి. నిల్వ నీటి కుంటల్లో ఆయిల్ బాల్స్ వేయడం, ఫాగింగ్ చేయడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్ పద్మ మాట్లాడుతూ.. ఈనెల 28న జిల్లావ్యాప్తంగా నిర్వహించబోయే 'పల్స్ పోలియో' డ్రైవ్‌పై దిశానిర్దేశం చేశారు. ఐదేళ్ల లోపు వయసున్న ప్రతి ఒక్క చిన్నారికీ తప్పకుండా పోలియో చుక్కలు వేయించడమే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. ఈ లోపే సిబ్బందికి అవసరమైన శిక్షణ పూర్తి చేయాలని ఆదేశించారు. డాక్టర్ కేవిఎన్ కృష్ణకుమారి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లలో కల్పించే ఆరోగ్య వసతులు, నిర్వహణపై వివరించారు. ఇన్చార్జి జిల్లా మలేరియా అధికారి డాక్టర్ నగేష్ దోమల ఉత్పత్తి, దోమల ద్వారా వచ్చే వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కుష్టు వ్యాది నివారణ అధికారి డాక్టర్ శంకర్ వ్యాధి నివారణ చర్యలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు, మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూళ్ల దోపిడీపై చర్యలు తీసుకోవాలి

-- డీఈవోను కోరిన బీసీ విద్యార్థి సంఘం

అక్షరకలం చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీ, పుస్తకాల విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని యాదాద్రి జిల్లా డీఈవో బిక్షపతికి బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, సామాజికవేత్త నిమ్మల వీరన్న వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2005 ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేసి, అధిక ఫీజులు వసూలు చేస్తున్న స్కూళ్లను సీజ్ చేయాలి. పాఠశాలల్లో పుస్తకాల అమ్మకాలను పూర్తిగా నిషేధించాలి. బిల్డింగ్ సేఫ్టీ, ఫైర్ సేఫ్టీ, శానిటైజేషన్ లేని మరియు గుర్తింపు లేని స్కూళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. 'టెట్' అర్హత లేని ఉపాధ్యాయులను తక్షణమే తొలగించాలి. ఫిట్నెస్ లేని స్కూల్ బస్సుల రిజిస్ట్రేషన్ రద్దు చేయాలి. ప్రభుత్వ పాఠశాలలకు మారే విద్యార్థులను టీసీ విషయంలో వేధించే యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించాలని, పేద విద్యార్థులకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల



మహాలింగం, ధరావత్ గిరిధర్, సందీప్, రాకేష్ పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

-- తాసిల్దార్‌కు రాయరావుపేట్ పాలకవర్గం వినతి

అక్షరకలం బిబినగర్

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని రాయరావుపేట్ గ్రామ పరిధిలో గల సర్వే నెంబర్ 178 ప్రభుత్వ భూమిలో అర్హులైన నిరుపేద లబ్ధిదారులకు ఇళ్ల



స్థలాలు కేటాయించాలని కోరుతూ గురువారం మండల తాసిల్దార్ (ఎమ్మార్వో) కు వినతిపత్రం సమర్పించారు. గ్రామ సర్పంచ్ బొర్రా రమేష్ మరియు పాలకవర్గం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గతంలో సర్వే నెంబర్ 178 లో ఇచ్చిన పట్టా పేపర్లను పునరుద్ధరించాలని, అర్హులైన లబ్ధిదారులకు స్థలాలు కేటాయించాలన్నారు. అలాగే, రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఈ నిరుపేదలను భాగస్వామ్యం చేసి, వారు ఇల్లు కట్టుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వోని కోరారు. దీనిపై ఎమ్మార్వో సానుకూలంగా స్పందిస్తూ, సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శివ గౌడ్, వార్డు సభ్యులు త్రిపురబోయిన జంగమ్మ జంగయ్య, రొంపి ఆనంద్, ఎర్రబెల్లి ప్రకాష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# విద్యార్థులకు ఉచిత పుస్తకాల పంపిణీ



అక్షరకలం బీబీనగర్

బీబీనగర్ మండలం రాఘవాపురం గ్రామంలో 'ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట' కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిద్దగోని శ్రీకాంత్ గౌడ్, ఉపసర్పంచ్ సిలువేరు కవిత మహేష్‌లతో పాటు వార్డు సభ్యులు దొంతిరెడ్డి రాజశేఖరరెడ్డి, బుయ్య పాండు, రక్తని పూర్ణిమ కుమార్, బండారి అశ్విని రాఘవేంద్ర, పొట్ట మంగమ్మ నరేందర్, గుంటిమిది విజయలక్ష్మి రవీందర్ తదితరులు పాల్గొని విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు.

# నీట్-2026 పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 18:

నీట్–2026 పరీక్ష పున: నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, డిసిపి ఎ భాస్కర్, మంచిర్యాల ఎసిపి ప్రకాష్ లతో కలిసి సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, గతంలో జరిగిన నీట్ పరీక్షలో పేపర్ లీక్ కారణంగా ప్రభుత్వం జూన్ 21వ తేదీన నీట్ పరీక్షను తిరిగి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కేంద్రంలో 1 వేయి 204 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని, పరీక్ష నిర్వహణ కొరకు జిల్లాలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గర్మిళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రాజీవ్ నగర్ లోని తెలంగాణ ఆదర్శ పాఠశాల– జూనియర్ కళాశాల, జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా బందోబస్తు, పరీక్ష కేంద్రాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్ష రోజున ప్రశ్న పత్రాల తరలింపు, అభ్యర్థుల రిజిస్ట్రేషన్, బయోమెట్రిక్ వెరిఫికేషన్, అభ్యర్థుల తనిఖీ తదితర ఏర్పాట్లు



చేయడం జరిగిందని తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మహిళా అభ్యర్థుల తనిఖీలో మహిళ కానిస్టేబుల్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రశ్నాపత్రాలు తరలింపు, భద్రపరచడం అంశాలపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నీట్ పరీక్షను సురక్షితమైన, భద్రత చర్యల మధ్య పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత అలీ లతో కలిసి నీట్ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పరీక్ష కేంద్రాలలో పారిశుధ్య నిర్వహణ, పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స కిట్లు, అవసరమైన మందులు, వైద్య సిబ్బంది నియామకం అంశాలపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల వద్ద అభివృద్ధి పనులు జరుగుతున్న దృష్ట్యా పోలీస్ బందోబస్తు పెంచాలని తెలిపారు. పరీక్ష నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, పరీక్ష కేంద్రం లోనికి మొబైల్, డిజిటల్ పరికరాలు ఎట్టి పరిస్థితులలోనూ అనుమతించ కూడదని, పరీక్ష జరుగు సమయంలో విద్యుత్తు అంతరాయం లేకుండా చూడాలని తెలిపారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా ఆర్టిసి ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రాలకు పరీక్ష సమయంలో బస్సులు నడిపించాలని, పరీక్ష కేంద్రాల వద్ద అభ్యర్థుల తనిఖీ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత.

జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాల్సిన బాధ్యత తీసుకోవాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు.వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం గట్టు మండలంలోని ముసల్మాందొడ్డి రిజర్వ్ ఫారెస్ట్‌లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, ఎన్‌సీసీ క్యాడెట్లు మరియు స్థానిక ప్రజలు కలిసి వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అడవుల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ మరియు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అడవులు పెరిగితేనే వర్షాలు సమృద్ధిగా కురిసి అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ ముషాహిదా బేగం, ఎంపీడీవో చెన్నయ్య, సర్పంచ్ సాకి దేవిడ్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పర్వేజ్ అహ్మద్, డీఆర్ఓ జకీరుద్దీన్, సుమలత, ఎఫ్ఎస్ఓ ప్రసూన, మన్యమయ్య, ఎఫ్‌బీఓ శ్వేత, సిబ్బంది ఖలీల్ అహ్మద్, మహిళా సంఘాల సభ్యులు, ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.



# పచ్చని నల్గొండకై కదలిరండి

## వనమహోత్సవంలో జిల్లా కలెక్టర్ పిలుపు

## ఈ ఏడాది జిల్లాలో 57.70 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యం

## ప్రతి ఇంటికీ 6 మొక్కలు పంపిణీ

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

మొక్కలు మానవ మనుగడకు మూలం. పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ పేర్కొన్నారు. గురువారం నల్గొండ జిల్లా కేంద్రంలోని కోమటిరెడ్డి ప్రతీక్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్రవ్యాప్త 'వనమహోత్సవం' కార్యక్రమంలో భాగంగా ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస రెడ్డి ప్రజలను ఉద్దేశించి కీలక సందేశాన్ని ఇచ్చారు.జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, జిల్లాలో పచ్చదనాన్ని పెంచేందుకు స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళు_న్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం జిల్లావ్యాప్తంగా 57 లక్షల 70 వేల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో మొక్కలు నాటాలి. ఇందుకోసం ప్రతి ఇంటికీ 6 మొక్కల చొప్పున పంపిణీ చేయడం జరుగుతుంది. నల్గొండ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ఓపెన్ ప్లాట్లు, రోడ్ల పక్కన, పార్కులలో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలి. ఈ ఏడాది కార్పొరేషన్ ఆధ్వర్యంలో 1.65 లక్షల మొక్కలు నాటేలా ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. లతీఫ్ సాబ్ గుట్టపై ఎలాంటి మొక్కలు నాటాలనే అంశంపై జిల్లా అటవీ అధికారి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నారు.? ఈ హరిత యజ్ఞంలో మహిళలు





చురుగ్గా పాల్గొని, మొక్కల సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని పేర్కొన్నారు. గత ఏడాది జిల్లాలో 90 శాతం మొక్కలు నాటి విజయవంతమయ్యాం. ఈ సంవత్సరం అందరి సహకారంతో 100 శాతం లక్ష్యాన్ని సాధించి తీరుతాం" అని కలెక్టర్ ధీమా వ్యక్తం చేశారు.

### -ప్రాణవాయువును కాపాడుకుందాం...

నల్గొండ మున్సిపల్ మేయర్ శ బుర్రి చైతన్య శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, పెరుగుతున్న కాంక్రీట్ నిర్మాణాల వల్ల పచ్చదనం కరువవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రపంచ పరిస్థితుల్లో సుమారు 5వేల కోట్ల మొక్కల ఆవశ్యకత ఉంది. నీరు, ఆహారం కలుషితం కాకుండా ఉండాలంటే చెట్లే ఏకైక మార్గం. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కనైనా నాటి, దాన్ని ప్రాణప్రదంగా పెంచి పోషించాలి. నగర ప్రజలు పరిశుభ్రతతో పాటు పచ్చదనానికి సమాన ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆమీర్ అలీ, డీఎఫ్ఓ రాజశేఖర్ లు మాట్లాడారు. ప్రభుత్వ సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి పౌరుడు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ హరితోత్సవంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, అసిస్టెంట్ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, జేసీ శ్రీనివాస్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర, డీఐఈఓ దశ్రు నాయక్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటారు.

# సమయానికి విధులకు హాజరుకావాల్సిందే

## నివేదిక కోరిన జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

## నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రిపై కలెక్టర్ ప్రత్యేక సమీక్ష

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం



నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. గురువారం ఆయన జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో హెచ్‌వోడీలతో సమీక్ష నిర్వహించారు. ప్రతి వైద్యుడు విధులకు సమయానికి హాజరుకావాలని, ప్రతి రోజు ఉదయం 10 గంటలలోపు వైద్యులు, సిబ్బంది హాజరు వివరాలను తనకు నివేదిక రూపంలో పంపించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా హాజరు పట్టికను పరిశీలించిన కలెక్టర్, వివిధ విభాగాల హెచ్‌వోడీలను ఆయా విభాగాల్లో చికిత్స పొందుతున్న రోగుల సంఖ్య, అందుతున్న వైద్య సేవలు, ప్రత్యేక కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్థోపెడిక్, పీడియాట్రిక్, గైనకాలజీ, జనరల్ మెడిసిన్ తదితర విభాగాల పనితీరును సమీక్షించారు. ఆసుపత్రిలో అవసరమైన వైద్య పరికరాలు, మౌలిక సదుపాయాలపై ఆరా తీసిన కలెక్టర్, అవసరమైన పరికరాలను సి.ఎస్.ఆర్. నిధుల ద్వారా సమకూర్చుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పీహెచ్‌సీలు, సబ్‌సెంటర్లకు అవసరమైన నిధులు కేటాయించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా ప్రతి వైద్యుడు బాధ్యతతో పనిచేయాలని అన్నారు.సమావేశంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ , ప్రభుత్వ డాక్టర్లు, డాక్టర్ నగేష్, వివిధ విభాగాల హెచ్‌వోడీలు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు కూడా ఉద్దీపకం. ఐటిడిఎ,పిఓ,బి.రాహుల్,

అక్షర కలం / భద్రాచలం



గిరిజనసంక్షేమశాఖఆశ్రమపాఠశాలలు,జిపిఎస్.పాఠశాలలోచద ువుతున్నవిద్యార్థినివిద్యార్థులకుగుణాత్మక విద్యను అందించడం కోసం కనీస సామర్థ్యాలను విద్యార్థుల్లో మెరుగు పరిచి,పిల్లలబేస్.లెవెల్.పునాదిగట్టిగాఉండాలంటేనిష్ణాతులైనఉ పాధ్యాయులచే ఉద్దీపకం వర్క్ బుక్ రూపొందించిఅమలుచేయడంవలన విద్యార్థుల విద్యా నైపుణ్యాలు పెరిగిచాలావరకుసత్ఫలితాలుసాధించామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిబి.రాహుల్,అన్నారు.గురువారం నాడు ఐటీడీఏప్రాంగణంలోని పిఎంఆర్.సిభవనములోనిసమావేశమందిరంలో ఎస్జిటిఉపాధ్యాయులు ఏ హెచ్ ఎస్,ఏపీఎస్,జిపిఎస్ పాఠశాలలలోచదివేవిద్యార్థినీవిద్యార్థులవిద్యాభివృద్ధి మరింత మెరుగు పరచడానికిఉద్దీపకంవర్క్.బుక్.తయారుచేయడానికిఉపాధ్యాయ ులురూపొందిస్తున్నప్రణాళికలపలుఅంశాలనుఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణప్రభుత్వంఆశ్రమపాఠశాలలు,జిపిఎస్ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టినందున విద్యార్థులకు కనీస సామర్థ్యాలు అర్థమయ్యేరీతిలోనిష్ణాతులైనఉపాధ్యాయులచే సలహాలు సూచనలు తీసుకొనిఈఉద్దీపకంవర్క్.బుక్స్.రూపొందించడంవలనమూడు, నాలుగు,ఐదవ తరగతి పిల్లలకు గుణకాహారాలు,బాగాహారాలు,పిల్లల యొక్క విద్యపరంగానైపుణ్యాలు కొంతవరకు పిల్లలు అర్థం చేసుకొని సొంతంగాచదవడంరాయడంమరియు వాటి సారాంశాలు విద్యార్థినీ విద్యార్థులుచాలావరకుఅర్థంచేసుకోవడంవలనవారియొక్కబేస్. లెవెల్.విద్యాభ్యాసంమెరుగుపడిందని,ఈసంవత్సరం జిపిఎస్ పాఠశాలల్లో చదివేవిద్యార్థినీవిద్యార్థులకేకాకుండాఆశ్రమపాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు కూడా ప్రత్యేకంగా ఉద్దీపకం వర్క్ బుక్ రూపొందిస్తున్నామని,అందులో ఒక్కతోవమరియురెండోవతరగతులకు తెలుగు ఇంగ్లీష్ మరియు గణితంకలిపిరూపొందిస్తున్నామని,అలాగే గత సంవత్సరం మూడో తరగతికి మాత్రమే గణితం లోనిఅంశాలుఅర్థం చేసుకునేలా రూపొందించామని కానీ ఈ సంవత్సరం గణితంతో పాటు ఇంగ్లీష్ వర్క్ బుక్ కూడా ప్రత్యేకంగా రూపొందిస్తున్నామని,అదేవిధంగా నాలుగు,ఐదుత రగతులకుగణితంతోపాటుఇంగ్లీష్.వర్క్.బుక్.రూపొందించి, విద్యార్థులలో దాగివున్న నైపుణ్యాలను పరీక్షించడానికి కొత్తగా కొన్ని పదాలు చేర్చడం జరిగిందని అన్నారు.అదేవిధంగా ఏడు.ఎనిమిదిమరియుతొమ్మిదోవతరగతిచదువుతున్నవిద్యార్థిని విద్యార్థులకుఇప్పటినుండేకాంపిటేటివ్.పరీక్షలకుసంబంధించిన అంశాలు తెలుసుకునేలా బుక్ రూపొందించి అమలుచేయడం జరుగుతుందని అన్నారు.గిరిజన సంక్షేమశాఖలో పనిచేయుచున్నఎస్జిటిటీచర్లద్వారానేఅరవైరోజులపాటు నిశితంగా పరిశీలించివర్క్.బుక్.రూపొందిస్తున్నామనిఅన్నారు.దీనిలోనిఅం శాలుచాలాసులభంగావిద్యార్థులుఅవగాహన చేసుకునే విధంగా ప్రత్యేకంగా తయారు చేస్తున్నామనిఅన్నారు.ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని శ్రీమతి చందన,ఏ సి ఎం ఓరమేష్,ఏపీఎస్,జిపిఎస్.పాఠశాలలఉపాధ్యాయులుసిబ్బందిత దితరులు పాల్గొన్నారు.

# లాడ్జీలు, హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన ఖమ్మం అర్బన్ పోలీసులు

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

నేరాల నియంత్రణ, భద్రతా చర్యల్లో భాగంగా ఖానాపురం హవెలి ఇన్స్పెక్టర్ భానుప్రకాష్ ఆధ్వర్యంలో లాడ్జీలు, హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గుర్తింపు పత్రాలు రిజిస్టర్ ఎంట్రీలు, సీసీటీవీ కెమెరాల పనితీరు మరియు చెక్-ఇన్, చెక్-అవుట్ సమయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. లాడ్జీ యాజమాన్యం గెస్ట్‌ల నుండి ఒరిజినల్ గుర్తింపు కార్డులను పరిశీలించి, వాటి జిరాక్స్‌లను భద్రపరచాలన్నారు. సరైన గుర్తింపు లేకుండా ఎవరికీ గదులు కేటాయించకూడదన్నారు. హోటల్ ప్రవేశ ద్వారాలు, ఎగ్జిట్ గేట్లు, మరియు రిసెప్షన్ ప్రాంతాలలో హెచ్‌డీ (ఎఐ) సీసీటీవీ కెమెరాలు 24/7 పనిచేసేలా చూడటం యాజమాన్యం బాధ్యతని అన్నారు. లాడ్జీలో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నట్లు లేదా అసాధారణ కార్యకలాపాలు జరుగుతున్నట్లు గమనిస్తే, యాజమాన్యం వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సరైన రికార్డులు నిర్వహించని మరియు భద్రతా ప్రమాణాలను పాటించని లాడ్జీల యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.బాల్లెపల్లి గణేష్ టౌన్ షిప్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు.



# మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి
# ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి జూన్ 17 ప్రతినిధి అక్షర కలం వై రమేష్,**

అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లాలో నిర్వహించనున్న "నషా ముక్త్ భారత్ సప్తాహ్" కార్యక్రమాల పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి గురువారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కల్పించడం,మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, సమాజాన్ని నషా రహితంగా తీర్చిదిద్దేందుకు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె. సుధారాణి, డీసీపీఓ ఎం. రాంబాబు, జిల్లా బాలల అభివృద్ధి ప్రాజెక్టు అధికారులు సీడీపీఓలు, డ్రగ్ డీ-అడిక్షన్ సెంటర్ కో-ఆర్డినేటర్ వెంకట్ రెడ్డి మరియు వారి బృందం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# వ్యాపార సంస్థల్లో సీసీటీవీలు తప్పనిసరి

## భద్రతకు సీసీటీవీ కెమెరాలే కీలకం: జిల్లా ఎస్పీ డి.జానకి

**మహబూబ్‌నగర్, జూన్ 18 (అక్షర కలం):**

వ్యాపార సంస్థల్లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు నేరాల నివారణతో పాటు భద్రతను మరింత బలోపేతం చేస్తుందని జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓం కన్వెన్షన్ హాల్‌లో గురువారం రూరల్ సీఐ గాంధీ నాయక్ ఆధ్వర్యంలో పట్టణంలోని వ్యాపారవేత్తలకు సీసీటీవీ కెమెరాల వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ మాట్లాడుతూ, ప్రతి వ్యాపార సంస్థ, షాపింగ్ కాంప్లెక్స్, గోదాం, వాణిజ్య సముదాయంలో నాణ్యమైన సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడం నేటి పరిస్థితుల్లో అత్యవసర అవసరంగా మారిందన్నారు. సీసీటీవీ కెమెరాల ద్వారా నేరాలను నివారించడంతో పాటు నేరస్తులను గుర్తించడం, అనుమానాస్పద కదలికలను పర్యవేక్షించడం సులభమవుతుందని తెలిపారు. తగిన స్టోరేజ్ సామర్థ్యం ఉన్న నాణ్యమైన కెమెరాలను ఏర్పాటు చేయాలని వ్యాపారవేత్తలకు సూచించారు. వ్యాపార సంస్థల్లో ఏర్పాటు చేసిన సీసీటీవీ వ్యవస్థలను మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్‌తో అనుసంధానం చేసుకోవచ్చని, దీంతో అత్యవసర పరిస్థితుల్లో పోలీసులు వేగంగా స్పందించే అవకాశం ఉంటుందని ఎస్పీ వివరించారు. అలాగే హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. నగదు లావాదేవీలు జరిగే ప్రదేశాలు, ప్రవేశ ద్వారాలు, పార్కింగ్ ప్రాంతాల్లో తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి సంస్థల భద్రతను మరింత పటిష్ఠం చేయాలని సూచించారు. పోలీస్ శాఖ చేపడుతున్న భద్రతా చర్యలకు పూర్తి సహకారం అందిస్తామని వ్యాపారవేత్తలు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ రూరల్ సీఐ గాంధీ నాయక్, ఎస్ఐ విజయ్ కుమార్, వ్యాపారవేత్తలు, వివిధ సంస్థల యజమానులు పాల్గొన్నారు.





# ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో దోపిడీని అరికట్టాలి

**ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ మల్యాల రాకేష్**




**జగిత్యాల జూన్ 18 (అక్షర కలం)**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించని ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ డి ఈ ఓ ఆఫీస్ ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తూ పేద బడుగు బలహీన విద్యార్థులను అన్యాయానికి గురి చేస్తుందని. అంతేకాకుండా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న డీఈవో, ఎంఈఓ, లేని కారణంగా ఉన్న ఇన్చార్జి డీఈవో లు కనీసం పట్టించుకోకుండా ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలకు వత్తాసు పలకడం చాలా బాధాకరమని అన్నారు. పాఠ్యపుస్తకాలను పాఠశాలలో అమ్ముతూ విద్యను పూర్తిగా వ్యాపారంగా మారుస్తున్నప్పటికీ అధికారులు స్వయంగా రాష్ట్ర ప్రభుత్వమే మొద్దు నిద్ర వహిస్తుందని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా డీఈవో మరియు టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నందువల్ల ఎంతో మంది విద్యార్థులు అన్యాయానికి గురవుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సంబంధిత పోస్టులను భర్తీ చేసి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను మూసివేసే కుట్ర చేస్తుందని తెలిపారు నిర్ణయాలను వెనక్కి తీసుకొని ప్రభుత్వ పాఠశాలలను సాంఘిక సంక్షేమ హాస్టల్ లో మౌలిక సదుపాయాలు మెరుగుపరిచి హాస్టల్లకు పక్కా భవనాలను నిర్మించాలన్నారు. అలాగే ఎన్ఈపి 2020 తక్షణమే అమలు చేయాలని, అనుమతులు లేకుండా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకుని వాటి గుర్తింపును రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ మాడవేణి సునీల్, నగర కార్యదర్శి రాపాక నిఖిల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజు, మారుతి కార్యకర్తలు ప్రణీత్ అజయ్ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# మొహరం పండుగను శాంతియుత వాతావరణంలో నిర్వహించాలి: - మరికల్ ఎస్ఐ విక్రమ్ ;

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, జూన్,18)**




మొహరం పండుగ సందర్భంగా మరికల్ పట్టణంలోని పీర్ల చావడీల వద్ద బందోబస్తు ఏర్పాట్లను మరికల్ ఎస్ఐ విక్రమ్ పరిశీలించారు. పీర్లను ఏర్పాటు చేస్తున్న ఆర్గనైజర్లు, కమిటీ సభ్యులతో సమావేశమై భద్రతా పరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ విక్రమ్ మాట్లాడుతూ... మొహరం పండుగను భక్తిశ్రద్ధలతో పాటు శాంతి యుత వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. పీర్ల ఊరేగింపులు, మతపరమైన కార్యక్రమాల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రజలు, యువకులు ఎలాంటి వదంతులను నమ్మకుండా అధికారిక సమాచారం మాత్రమే విశ్వసించాలని తెలిపారు. పండుగ సమయంలో మద్యం సేవించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్నారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపించిన వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజల సహకారంతో మొహరం పండుగను విజయవంతంగా నిర్వహించుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ 2 మహేశ్వరి, పోలీసు సిబ్బంది, పీర్ల కమిటీ సభ్యులు, మరియు పాల్గొన్నారు.

# గున్ముక్ల మాల గుట్ట మైనింగ్ నిలిపివేయాలనే డిమాండ్ ;

**--- ప్రార్థనాపత్రం కాంగ్రెస్ నేతకు సమర్పణ ;**

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, జూన్,18)**

నారాయణపేట, : గున్ముక్ల మాల గుట్టలో జరుగుతున్న మైనింగ్ పనులను నిలిపివేయమని స్థానిక గ్రామాల అఖిలపక్షం నేతలు నారాయణపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి నివాసంలో కలసి వినతిపత్రం సమర్పించారు. గ్రామాలు: గున్ముక్ల, యంనోనిపల్లి, మంత్రోనిపల్లి, కంసాన్‌పల్లి, గుడిగండ్ల అని అధికారులు తెలియజేశారు. ప్రశాంత్ రెడ్డి పత్రాన్ని గౌరవంగా స్వీకరించి మైనింగ్ అధికారితో (ఎడి) చర్చించినట్లు అఖిలపక్షం మండలి తెలిపింది. అంతేకాకుండా స్థానిక ప్రతినిధులు విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి మరియు మైనింగ్ మంత్రి వర్యులు వివేక్ వెంకట్స్వామి కి కూడా చేరవేస్తామని, గ్రామ ప్రజలకు హాని కలిగించే ఏ కార్యాచరణను జరగకుండా మైనింగ్ నిలిపివేసే దిశగా చర్యలు తీసుకుంటామని స్పందనలు ఇచ్చారు. ఈ నిర్ణయానికి నాయకులు, గ్రామస్థులు ధన్యవాదాలు తెలిపారు.



# వర్షం కోసం గ్రామ దేవతలకి ప్రత్యేక పూజలు

**గ్రామ దేవతల ఆశీర్వాదంతో గ్రామ సుభిక్షంగా ఉండాలి**

**బల్ధ మల్లేశం, సర్పంచ్ ఖానాపూర్**





**అక్షర కలం సిద్దిపేట జూన్ 18:**

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ఖానాపూర్ గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని ఆకాంక్షిస్తూ గ్రామస్థులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రకృతి కరుణించాలని పంటలు బాగా పండాలని కోరుకుంటూ గ్రామ ప్రజలు ఐక్యంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు నీటితో నిండిన బిందలను ఉంచి పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు అనంతరం గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బల్ధ మల్లేశం మాట్లాడుతూ వర్షాల కోసం గ్రామస్థులు అంతా ఒక్కటై భక్తి శ్రద్ధలతో గ్రామ దేవతలను ప్రార్థించడం ఆనందంగా ఉందన్నారు. ఎండల తీవ్రత తగ్గి, సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులందరికీ మంచి పంటలు రావాలని దేవుళ్ళను కోరినట్టు తెలిపారు. గ్రామంలో పంటలు బాగా పండితేనే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని, అందుకే ప్రతి ఒక్కరూ ప్రకృతి పట్ల గౌరవంతో ఉండాలని తెలిపారు. గ్రామ ప్రజలు ఐక్యంగా కలిసి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం సంతోషం అని, భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధి కోసం అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువత, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లాలో పానీపూరీ ఘటనపై అధికారుల దర్యాప్తు

**రాజన్న సిరిసిల్ల అక్షర కలం**

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశాలతో విచారణతంగళ్లపల్లి మండలం మండేపల్లి కేసీఆర్ నగర్‌లో పానీపూరీ తిని అస్వస్థతకు గురైన చిన్నారుల ఘటనపై చర్యలుతంగళ్లపల్లిలోని మోహన్ లాల్ చాట్ బండార్‌పై కేసు నమోదు ఫుడ్ సేఫ్టీ అధికారులు పానీపూరీ నమూనాల సేకరణనివేదికల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోనున్న అధికారులు.



# 420 హామీలు ఏమయ్యాయి రేవంత్ రెడ్డి

**అక్షర కలం సిద్దిపేట జూన్ 18:**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకపోగా ప్రశ్నిస్తున్న హరీష్ రావు పై బాడీ షేమింగ్ చేయడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థత అని బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పాల సాయిరాం,మోహన్ లాల్, ఎడ్ల సోమిరెడ్డిలు అన్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి వారు మాట్లాడారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఏమయ్యాయి అని ప్రశ్నించారు. పదవ తరగతి పాస్ అయిన వారికి 10000 రూపాయలు, ఇంటర్ పాస్ అయిన వారికి 15000, డిగ్రీ పాసైన వారికి 25000 ఇస్తామన్న ప్రభుత్వం కనీసం పేద విద్యార్థులకు స్కాలర్షిప్లు, ఫీజు రీఎంబర్స్మెంట్ లు కూడా ఇవ్వడం లేదని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి, అభివృద్ధికి మారుపేరువైన హరీష్ రావు పొడవుపై రేవంత్ రెడ్డి వ్యంగంగా మాట్లాడడం సరికాదన్నారు. హరీష్ రావు పక్కన రేవంత్ రెడ్డి నిలబడితే ఎక్కడికి ఉంటాడనేది ప్రజలకు తెలుసునన్నారు. ఎదురుగా చిన్న పిల్లలు ఉన్నారు అని కనీస జ్ఞానం లేకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందన్న కాంగ్రెస్ నాయకులకు విద్యాశాఖలో 2000 కోట్ల కుంభకోణం జరిగిందని నిజం చెబితే మింగుడు పడడం లేదన్నారు. ఇప్పటికైనా బి.ఆర్.ఎస్ నాయకులపై బాడీ షేమింగ్ వ్యాఖ్యలు మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో బి.ఆర్.ఎస్ నాయకులు మోహిజ్, నాగరాజు, సాయి ప్రేమ్, మహిపాల్ గౌడ్, రజనీకాంత్ పలువురు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955